http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శనివారం 2 మే 2026

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

### రాష్ట్రంలో శాంతి భద్రతల కోసం

# అహర్నిశలు కృషి చేస్తాం



- నూతన డీజీపీ సీవీ ఆనంద్
- నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్
- డీజీపీ ఆఫీసులో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు
- రాష్ట్రంలో శాంతి భద్రతల నియంత్రణకు అహర్నిషలు కృషి

హైదరాబాద్

రాష్ట్రంలో శాంతి భద్రతల కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలంగాణ నూతన డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. కొత్త టెక్నాలజీని మరింతగా వాడుకుంటూ సమర్థంగా పని చేస్తామన్నారు. ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరేలా కృషి చేస్తామని చెప్పారు. నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. శాంతి భద్రతల్లో సమస్య రాకముందే అప్రమత్తంగా ఉండటం మంచిదని అన్నారు. నేరాల దర్యాప్తులో తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఉత్తమ పనితీరు కనబరిచారని ఆయన తెలిపారు. మారుతున్న పరిస్థితుల్లానే - మిగతా3లో



### ఆ రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు


# పీక్స్‌లోకి వెళ్లే అవకాశం

- ఈసారి ముందుగానే 'నైరుతి' రాక
- దేశవ్యాప్తంగా మే నెలలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదు
- మే 14 నుంచి 16 మధ్య అండమాన్-నికోబార్ దీవులకు నైరుతి రుతుపవనాలు : భారత వాతావరణ శాఖ వెల్లడి

2

### బీఆర్ఎస్‌లో సెగలు పుట్టిస్తున్న

# టీఆర్ఎస్



- ఆడపడుచు పార్టీపై ఆసక్తి కనరపరుస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు?
- సామాన్య జనాల్లోనూ పార్టీకి కనిపిస్తున్న ఆదరణ..
- కవితక్క రాజకీయ ప్రకంపనలు సృష్టించనుందా..?
- బిఆర్ఎస్‌కు పొంచి ఉన్న "టిఆర్ఎస్" ప్రమాదం టిఆర్ఎస్ వైపు బడా నేతల చూపు..?

హైదరాబాద్

ఒక ఉద్యమ నాయకుడి కూతురుగా రాజకీయాల్లోకి అడుగు పెట్టింది.. తెలంగాణ ఉద్యమ సమయంలో బతుకమ్మను భుజాలకు ఎత్తుకుంది.. మహిళా లోకాన్ని ఉద్యమం వైపు నడిపించి పార్టీలో తనదైన ముద్ర వేసింది.. కానీ.. రాజకీయ కుట్రలకు బలై, జైలు పాలై ఆ తర్వాత కోర్టు ద్వారా నిర్దోషిగా నిరూపించబడి బయటికి రావడం.. ఉన్న పార్టీలోనే ఆదరణ లేక అక్కడి నుంచి అవమానంతో నిష్క్రమించి, చివరకు కుటుంబంతో కూడా బంధం విడిపోయిన గాయపడ్డ పులిలా మారింది.. వేరే కుంపటి పెట్టి.. ఇటీవల కాలంలో బీఆర్ఎస్ కు ఊహించని ట్విస్టులు - మిగతా3లో



### సిలిండర్ల ధరలు పెరుగుతాయని నేను ముందే చెప్పాను

- ఎన్నికల తర్వాత దేశీయ ద్రవ్యోల్బణ ఒత్తిళ్లకు గురయ్యే అవకాశం
- ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు ధరలు రూ. 1,380 పెరిగాయి
- ఇది కేవలం మూడు నెలల్లోనే 81శాతం పెరిగింది
- మొదట గ్యాస్‌పై దెబ్బ, తర్వాతి దెబ్బ పెట్రోల్, డీజల్‌పై పడుతుంది.

## బంగాల్ ఎన్నికల్లో అవకతవకలు

- ఆ 15 బూత్‌ల్లో మే 2న రీపోలింగ్
- మగ్రాహాట్ పశ్చిమ్, డైమండ్ హార్బర్‌ల్లోని కేంద్రాల్లో ఎన్నికల అక్రమాలు
- అక్కడ మే 2న రీపోలింగ్‌కు ఈసీ ఆదేశాలు



## అసెంబ్లీకి సీఎం తాగొచ్చారు



- విపక్షాల సంచనల ఆరోపణలు
- అసెంబ్లీలో సీఎం భగవంత్ మాన్ మద్యం మత్తులో ఉన్నారని విపక్షాల ఆరోపణలు
- సీఎం సహా ఎమ్మెల్యేలందరికి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్
- వివాదంపై సభాపతికి లేఖ రాసిన కాంగ్రెస్



### జూన్ 2 నాటికి జర్నలిస్టుల

## సమస్య పరిష్కారం

- జూన్ 2 నాటికి జర్నలిస్ట్‌ల ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం
- న్యాయపరమైన చిక్కుల్లేకుండా ఇళ్లస్థలాలు
- జర్నలిస్టులు అందరూ ఒకేతాటిపై ఉంటే సమస్యల పరిష్కారం సులువు అవుతుంది
- అన్ని సొసైటీలు కలిసి ఒకే వేదికపైకి వచ్చి జేఏసీ ఏర్పాటు చేసుకోవాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### దడ పుట్టిస్తున్న

# ధరలు

- అవసరాన్ని ఆసరాగా చేసుకుని..
- కృత్రిమ కొరత సృష్టించి...
- ధరలు పెంచేస్తున్న ఆటోలు, క్యాబ్‌లు
- కృత్రిమ కొరత సృష్టించి ఎక్కువ వసూలు చేస్తున్న క్యాబ్, ఆటో డ్రైవర్లు
- పీక్ అవర్స్ పేరుతో కొన్ని రూట్లలో అమాంతంగా ధరల పెరుగుదల



హైదరాబాద్

హైదరాబాద్ మహా నగరంలో క్యాబ్‌లు, ఆటోల్లో ప్రయాణించాలంటే యాప్‌లలో చూపిస్తున్న ధరలు సాధారణ ప్రజలకు దడ పుట్టిస్తున్నాయి. కొన్నిసార్లు కావాలనే కృత్రిమ కొరత సృష్టించి, మరికొన్నిసార్లు ప్రయాణికుల అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని తక్కువ దూరానికి కూడా క్యాబ్ సేవలందించే యాప్‌లు (అగ్రిగేటర్ సంస్థలు), క్యాబ్ డ్రైవర్లు ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. ఒక వ్యక్తి ఒకే రూటులో క్యాబ్ సేవలను పదే పదే వినియోగించుకుంటే అల్గారిథమ్ ద్వారా సంబంధిత అగ్రిగేటర్ ఆ ప్రయాణాన్ని పూర్తిగా విశ్లేషిస్తుంది. ఆ దారిలో తప్పనిసరిగా ప్రయాణిస్తారని యాప్‌లో మునిపటి దానికన్నా ఎక్కువ ధర చూపుతుంది. దీంతో ఒక్కో ప్రయాణంపై గరిష్ఠంగా రూ.200 నుంచి రూ.300 అదనంగా వసూలు చేస్తున్నారు. గతంలో రూ.200 చెల్లించాల్సిన రూటులో, - మిగతా3లో



### యాదగిరిగుట్టకు వెళ్లొస్తుండగా

## ఘోర ప్రమాదం

- ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురి మృతి
- ఓఆర్ఆర్ ఎగ్జిట్-16 వద్ద ఆగివున్న లారీని వెనుక నుంచి ఢీకొట్టిన కారు
- ప్రమాదంలో ఆరుగురు మృతి, మరొకరికి తీవ్రగాయాలు
- తీవ్రంగా గాయపడిన మహిళ ఆస్పత్రికి తరలింపు

### కొత్త ప్రైవేటు స్కూళ్ల ఏర్పాటు సులభతరం

- రాష్ట్రాలకు నీతి ఆయోగ్ కీలక సూచనలు
- ప్రైవేటు స్కూళ్ల ఏర్పాటుకు ఫాస్ట్ ట్రాక్ అనుమతులు
- అనవసర నిబంధనలు, ఎన్‌ఓసీ సర్టిఫికెట్లను తొలగించాలి
- రాష్ట్రాల విద్యాశాఖలతో సమీక్షలో నీతి ఆయోగ్ సూచనలు
- త్వరలోనే కేంద్రానికి సమగ్ర సిఫారసులు



# ఆ రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు పీక్స్‌లోకి వెళ్లే అవకాశం



మే నెలలో నమోదయ్యే ఉష్ణగ్రతలపై భారత వాతావరణ శాఖ (ఐఎండీ) కీలక విషయాలను వెల్లడించింది. ఈ నెలలో ఎండలు, వడగాల్పుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర హెచ్చరించారు. సాధారణంగానే మే నెలలో దేశవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి. అయితే, ఈ ఏడాది కొన్ని నిర్దిష్ట ప్రాంతాల్లో వడగాల్పుల తీవ్రత సాధారణం కంటే ఎక్కువగా ఉంటుందని మృత్యుంజయ్ తెలిపారు. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లోని దిగువ ప్రాంతాల్లో ఎండల తీవ్రత పెరుగుతుంది ఐఎండీ పేర్కొంది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో సముద్రపు తేమతో కూడిన వేడి గాలి ఎక్కువగా ఉక్కపోత ఉండొచ్చని చెప్పింది. గుజరాత్, మహారాష్ట్రలోని విదర్భ, మరాఠ్వాడా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయిని దాటే అవకాశం ఉందని వివరించింది. ఈసారి మే నెలలో పగటి పూట మాత్రమే కాదు, రాత్రి సమయాల్లో కూడా వేడి ఎక్కువగా ఉంటుందని ఐఎండీ వెల్లడించింది. దేశంలోని మెజారిటీ ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు (రాత్రి వేళలు) సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతాయని చెప్పింది. దీనివల్ల రాత్రిపూట కూడా ఉక్కపోత అధికంగా ఉంటుందని వెల్లడించింది. పంజాబ్, రాజస్థాన్‌లోని కొంత భాగం, మధ్య భారతం, దక్షిణ ద్వీపకల్పంలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రం కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణంగా లేదా అంతకంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వివరించింది.

**నైరుతి రుతుపవనాల రాక**

ఇదే సమయంలో నైరుతి రుతుపవనాలపై కూడా ఐఎండీ చల్లటి కబురు అందించింది. ఈసారి నైరుతి రుతుపవనాలు ముందుగానే వచ్చే అవకాశం ఉందని, మే 14 నుంచి 16వ తేదీ మధ్యలో రుతుపవనాలు అండమాన్, నికోబార్ దీవులను తాకే అవకాశం ఉందని చెప్పింది. ఇది సాధారణ సమయం కంటే కొంచెం ముందే కావడం గమనార్హం. దీంతో మే నెలలో దేశవ్యాప్తంగా సగటు వర్షపాతం సాధారణం కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. దక్షిణాది రాష్ట్రాలు, పశ్చిమ భారతంలో మంచి వర్షాలు కురిసినప్పటికీ, ఈశాన్య రాష్ట్రాలు, తూర్పు మధ్య భారతంలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రం సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే సూచనలు ఉన్నాయని చెప్పింది. పసిఫిక్ మహాసముద్రంలో 'ఎల్ నినో' పరిస్థితులు బలపడుతున్నాయని ఐఎండీ పేర్కొంది. రుతుపవనాల సీజన్ (జూన్-సెప్టెంబర్) మధ్యలో ఎల్ నినో ప్రభావం చూపే అవకాశం ఉందిని వెల్లడించింది. ఎల్ నినో వల్ల భారతదేశంలో వర్షపాతం తగ్గే అవకాశం ఉంటుంది. మధ్య పసిఫిక్ మహాసముద్ర జలాలు వేడెక్కే పరిస్థితిని ఎల్‌నినోగా పరిగణిస్తారు. ఈ ప్రభావం రుతుపవనాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఐఎండీకి చెందిన 'మాన్‌సూన్ మిషన్ కపుల్డ్ ఫోర్‌కాస్టింగ్ సిస్టమ్' అంచనాల ప్రకారం, ఈ ఏడాది నైరుతి రుతుపవనాల కాలంలో ఎల్‌నినో పరిస్థితులు అభివృద్ధి చెందే అవకాశముందని వెల్లడించింది.

**ఏప్రిల్‌లో వాతావరణ పరిస్థితులపై సమీక్ష విడుదల**

ఇక ఏప్రిల్ నెల వాతావరణ పరిస్థితులపై కూడా ఐఎండీ సమీక్ష విడుదల చేసింది. దేశంలోని ఎక్కువ ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదయ్యాయని తెలిపింది. అయితే దక్షిణ భారతదేశంలో మాత్రం ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యాయని వెల్లడించింది. ఏప్రిల్ నెలలో దేశాన్ని ఏడు పాశ్చాత్య అలజడులు ప్రభావితం చేశాయని ఐఎండీ పేర్కొంది. వీటి ప్రభావంతో పలు రాష్ట్రాల్లో వర్షాలు, ఉరుములు, ఈదురుగాలులు నమోదయ్యాయని తెలిపింది. మే నెలలో కూడా వాతావరణంలో మార్పులు కొనసాగనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. ఈ మేరకు కొన్ని ఐఎండీ కొన్ని సూచనలు చేసింది. శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవాలని, మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు బయట తిరగకపోవడం ఉత్తమమని పేర్కొంది.

# సిలిండర్ల ధరలు పెరుగుతాయని నేను ముందే చెప్పాను



వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ల ధరల పెంపు నేపథ్యంలో కేంద్రంపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. ఈ పెంపును తాను ముందే ఊహించానని అన్నారు. ఎన్నికల తర్వాత దేశీయ ద్రవ్యోల్బణ ఒత్తిళ్లకు గురయ్యే అవకాశం ఉందని ఆరోపించారు. ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు ధరలు రూ. 1,380 పెరిగాయని, ఇది కేవలం మూడు నెలల్లోనే 81శాతం పెరిగిందని పేర్కొన్నారు. ఈ ధరల పెంపు ప్రభావం టీ స్టాల్స్, దాబాలు, హోటళ్లు, బేకరీలు, స్వీట్ షాపుల వంటి చిన్న వ్యాపారాలపై పడుతుందని అన్నారు. అలాగే గృహ ఖర్చులు కూడా ప్రభావితం అవుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది ఎన్నికల బిల్లు అంటూ కేంద్రంపై విమర్శలు గుప్పించిన ఆయన, గ్యాస్ తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలు కూడా పెరిగే అవకాశం ఉందని రాహుల్ గాంధీ హెచ్చరించారు.

"నేను ముందే చెప్పాను ఎన్నికల తర్వాత ద్రవ్యోల్బణ ఒత్తిళ్లకు గురవుతుంది. ఈ రోజు వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర రు. 993 పెరిగింది. ఒకే రోజులో జరిగిన అత్యంత భారీ పెరుగుదల ఇది. ఇది కచ్చితంగా ఎన్నికల బిల్లు. ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు రూ. 1,380 పెరుగింది. కేవలం 3 నెలల్లోనే ఏకంగా 81శాతం పెరుగుదల. టీ స్టాల్, దాబా, హోటల్, బేకరీ, స్వీట్ షాపు ఇలా అందరి వంటగదులపైనా భారం పెరిగింది. ఇది మీ భోజనం (మీ ప్లేట్) పైనా ప్రభావం చూపుతుంది. మొదట గ్యాస్‌పై దెబ్బ, తర్వాతి దెబ్బ పెట్రోల్, డీజల్‌పై పడుతుంది."

కాగా, త్వరలోనే పెట్రోలియం ఉత్పత్తుల ధరలను పెరుగుతాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మంగళవారం అన్నారు. బంగాల్‌లో పోలింగ్ బుధవారంతో ముగుస్తుండటం, అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడులో ఇప్పటికే పోలింగ్ పూర్తయిపోవడంతో మోదీ ప్రభుత్వం త్వరలోనే పెట్రోలియం ఉత్పత్తుల ధరలను పెంచుతుందన్నారు. ప్రజలు పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని చెప్పారు. "ఎన్నికల ఉపశమనం ముగిసింది. ద్రవ్యోల్బణ తాపం వచ్చేస్తోంది! ఏప్రిల్ 29 తర్వాత జాగ్రత్త పెట్రోల్, డీజిల్, అన్నీ ఖరీదవుతాయి. చమురు ధరలు తక్కువగా ఉన్నప్పుడు, మోదీ ప్రభుత్వం లాభాలను తన జేబులో వేసుకుంది. ఇప్పుడు ధరలు పెరిగాయి కాబట్టి, ఆ భారాన్ని మీపై మోపుతుంది. ధరలు తక్కువగా ఉన్నప్పుడు దోచుకునే ప్రభుత్వం, ద్రవ్యోల్బణ తీవ్రతను మాత్రం ప్రజలే భరించేలా వదిలేస్తుంది." అని రాహుల్ గాంధీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

**ప్రభుత్వం ఓటర్లను మోసం చేస్తోంది : డీకే శివకుమార్**

ఇదిలా ఉండగా, వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ల ధరల పెంపుపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం ఓటర్లను మోసం చేస్తోందని, సామాన్యుడిపై భారం మోపుతోందని ఆయన ఆరోపించారు. ఎన్నికల తర్వాత ఈ చర్య ఊహించినదేనని, ఇది ప్రజలకు వెన్నుపోటు అని శివకుమార్ అభిప్రాయపడ్డారు. "ఇది సామాన్యుడిని, హోటళ్లను ప్రభావితం చేస్తుంది. వారు (బీజేపీ) ఈ దేశ ఓటర్లను మోసం చేశారు. ఎన్నికల తర్వాత వారు ఇలా చేస్తారని మాకు తెలుసు. ఇది ప్రజలకు వెన్నుపోటు పొడవడమే. మేము దీనిని ఖండిస్తున్నాం. ధరల పెంపును వెనక్కి తీసుకునేలా ఆందోళన చేస్తాం" అని అన్నారు.

**కార్మికులకు మోదీ ఇచ్చిన బహుమతి : బృందా కారత్**

మరోవైపు వాణిజ్య సిలిండర్ల ధరల పెంపు నిర్ణయాన్ని సీపీఐ(ఎం) నాయకురాలు బృందా కారత్ తప్పుబట్టారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు ఇచ్చిన బహుమతిగా అభివర్ణించారు. "కార్మిక దినోత్సవం రోజు ఇది కార్మికులకు మోదీ ఇచ్చిన బహుమతి. కార్మికుల వేతనాల్లో ఎలాంటి పెరుగుదల లేకుండా ఎల్పీజీ ధర రూ. 3000కు చేరడం దేశంలోని లక్షలాది మంది పేదల జీవితాలపై ప్రభావం చూపబోతోంది. మోదీజీ సబ్సిడీల విషయంలో భారీగా వెచ్చిస్తున్నారు. ఇది కేవలం అంబానీ, అదానీల కోసమేనా లేక సామాన్య ప్రజల కోసమా" అని ఆమె అన్నారు.

# 'అసెంబ్లీకి సీఎం తాగొచ్చారు'



మేడేను పురస్కరించుకొని పంజాబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక అసెంబ్లీ సమావేశం రాజకీయ దుమారాన్ని రేపింది. ఈ సమావేశం ఆశించిన లక్ష్యం పక్కకు పోయి, ముఖ్యమంత్రి భగవంత్ మాన్ వ్యక్తిగత ప్రవర్తన అంశం చర్చనీయాంశమైంది. సభ ప్రారంభమైన కొద్దిసేపటికే ముఖ్యమంత్రి భగవంత్ మాన్ మద్యం సేవించి అసెంబ్లీకి వచ్చారని ఒక కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు సభలో పెను దుమారం రేగింది. ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్, శిరోమణి అకాలీదళ్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డాయి. అందరికీ బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేయాలని ప్రతిపక్ష నేతలు ఆరోపించారు. ఇదే సమయంలో భగవంత్ మాన్ ప్రసంగించేటప్పుడు మద్యం మత్తులో తూగుతున్నట్లు, మాట తుల్లినట్లు కనిపించే వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవడం మరింత సంచలనంగా మారింది.

"ఈ రోజు అసెంబ్లీలో ముఖ్యమంత్రి భగవంత్ మాన్ మద్యం సేవించి కనిపించారు. ఆమ్‌ఆద్మీ పార్టీకి చెందిన సీఎం భగవంత్ ప్రవర్తన శాసనసభ గౌరవాన్ని దిగజార్చింది. సభలో అనుచితంగా ప్రవర్తించినందుకు గానూ ఆయనపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌ను కోరుతున్నాం. అలాగే, సీఎం భగవంత్? మాన్?కు మద్యం పరీక్షలు నిర్వహించాలని స్పీకర్ సంధ్వాన్‌ను డిమాండ్ చేస్తూ సభ నుంచి వాకౌట్ చేశాం. అవసరమైతే మద్యం పరీక్షలకు మేం కూడా సిద్ధం" అని కాంగ్రెస్‌నాయకుడు సుఖ్‌పాల్ సింగ్ ఖైరా ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

**'రాష్ట్రాన్ని నడిపే వ్యక్తి ఇలా చేయడం బాధాకరం'**

అలాగే, అసెంబ్లీ ప్రతి పక్ష నాయకుడు ప్రతాప్?సింగ్? బజ్వా కూడా ఈ విషయంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి మద్యం మత్తులో అసెంబ్లీకి వస్తే తామేం చేయాలని, రాష్ట్ర అధిపతి పూర్తిగా మత్తులో ఉన్నప్పుడు సమావేశాలు నిర్వహించడం వల్ల ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని నడిపే వ్యక్తి ఇలాంటి పరిస్థితిలో ఉండటం బాధాకరమని వ్యాఖ్యానించారు. సభలో ఉన్న అందరికీ పరీక్షలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

'మద్యం సేవించి అసెంబ్లీ సమావేశాలకు రావడం సిగ్గుచేటు' మరోవైపు, శిరోమణి దళ్? కూడా భగవంత్? మాన్?పై తీవ్ర ఆరోపణలు చేసింది. కార్మిక దినోత్సవం రోజునే సీఎం మద్యం సేవించి అసెంబ్లీ సమావేశాలకు రావడం సిగ్గుచేటని పేర్కొంది. పంజాబ్ ప్రజల ముందు నిజం బయటపడేందుకు సీఎంకు వెంటనే డోప్ టెస్ట్ నిర్వహించాలని డిమాండ్ చేసింది.

**'ఆయన ఎప్పుడూ అలానే చేస్తారు, మద్యం సేవించే'**

ఇదిలా ఉండగా, రాజ్యసభ సభ్యురాలు స్వాతి మాలీవాల్ కూడా భగవంత్ మాన్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. సీఎం భగవంత్ తరచూ మద్యం సేవించే ప్రభుత్వ కార్యక్రమాలు, బహిరంగ, అధికారిక కార్యక్రమాలకు హాజరవుతున్నారని ఆరోపించారు. పంజాబ్ వంటి సున్నితమైన సరిహద్దు రాష్ట్రానికి సీఎంగా ఉన్న వ్యక్తి ఎప్పుడూ మద్యం మత్తులో ఉండటం ఆందోళనకరమని వ్యాఖ్యానించారు. మద్యం మత్తులోనే ఫైళ్లపై సంతకాలు చేస్తున్నారని ఆయనపై ఆరోపణలు ఉన్నాయని ఆమె అన్నారు. అయితే, ఎన్నికల ముందు భగవంత్ మాన్, తాను ఇకపై మద్యం సేవించబోనని తన తల్లిపై ప్రమాణం చేశారని, ఇప్పుడు ఆ మాట నిలబెట్టుకోలేదని కూడా మాలీవాల్ విమర్శించారు. సీఎంకు మద్యం పరీక్షలు నిర్వహించాలని, అందులో ఆయన మద్యం సేవించినట్లు తేలితే సీఎం పదవి నుంచి దిగిపోవాలని ఆమె డిమాండ్ చేశారు.

**వివాదంపై సభాపతికి లేఖ రాసిన కాంగ్రెస్**

కాగా, ఈ వివాదంపై కాంగ్రెస్ శాసనసభా పక్షం (సీఎల్పీ) అధికారికంగా స్పీకర్‌కు లేఖ రాసింది. సీఎం భగవంత్ మాన్‌తో పాటు అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యేలందరికి ఆల్కో-మీటర్, డోప్ టెస్టులు నిర్వహించాలని అందులో కోరింది. పారదర్శక విధానంలో పరీక్షలు జరగాలని, ఒక గంటలోపే ప్రక్రియ ప్రారంభించాలని సూచించింది. అలాగే పరీక్షలు నిష్పక్షపాతంగా జరిగేందుకు చండీగఢ్‌లోని పీజీఐఎంఈఆర్ వైద్య బృందాన్ని నియమించాలని కాంగ్రెస్ కోరింది. అధికార, ప్రతిపక్ష సభ్యులందరికీ సమానంగా పరీక్షలు నిర్వహించాలని పేర్కొంది. అయితే, ఈ గందరగోళంపై సీఎం భగ్వంత్ మాన్ స్పందించారు. కార్మిక దినోత్సవం కోసం ఈ ప్రత్యేక సమావేశం నిర్వహించామని, సభ్యులందరూ వాదనలకు దూరంగా ఉండి హుందాతనాన్ని పాటించాలని ఆయన కోరారు.

## బంగాల్ ఎన్నికల్లో అవకతవకలు

బంగాల్‌లోని రెండు నియోజక వర్గాల్లో ఎన్నికల అక్రమాలు జరిగాయన్న ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో, అక్కడ మళ్లీ ఎన్నికలు (రీపోలింగ్) నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. దీని ప్రకారం దక్షిణ 24 పరగణా జిల్లాకు చెందిన 2 అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 15 పోలింగ్ కేంద్రాల్లో మే 2న రీపోలింగ్ జరపాలని ఈసీ శుక్రవారం ఆదేశించింది. దీని ప్రకారం, మగ్రాహాట్? పశ్చిమ్ అసెంబ్లీ నియోజకవర్గంలోని 11 పోలింగ్ కేంద్రాల్లో, డైమండ్ హార్బర్?లోని 4 బూత్?ల్లో రీపోలింగ్ నిర్వహించున్నారు. ఈ రీపోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుందని ఈసీ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. వాస్తవానికి బంగాల్ రెండో దశ ఎన్నికల్లో భాగంగా, ఈ రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏప్రిల్ 29న పోలింగ్ జరిగింది. అయితే అక్కడ అక్రమాలు జరిగాయని సంబంధిత నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు, పరిశీలకుల నుంచి అందిన నివేదికలు అందించారు. దీనితోపాటు క్షేత్రస్థాయిలోని వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఈ రీపోలింగ్‌కు ఈసీ ఉత్తర్వులు జారీ చేసింది.

**బీజేపీ ఆరోపణలు**

టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ డైమండ్ హార్బర్ లోక్?సభ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే ఆ డైమండ్ హార్బర్? పరిధిలోని ఈ రెండు స్థానాల్లోని కొన్ని పోలింగ్ కేంద్రాల్లో భారీగా అక్రమాలు జరిగాయని బీజేపీ ఆరోపించింది. ఈ ఆరోపణలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను నిర్ధరించేందుకు ఈసీ తన ప్రత్యేక పరిశీలకుడు సుబ్రతా గుప్తాను నియమించింది.

## కొత్త ప్రైవేటు స్కూళ్ల ఏర్పాటు సులభతరం

దేశంలో ప్రైవేటు స్కూళ్లు ఏర్పాటు చేసే ప్రక్రియను మరింత సులభతరం, వేగవంతం చేసే దిశగా నీతి ఆయోగ్ కసరత్తు చేస్తోంది. అనవసర నిబంధనలన్నీ తొలగించి, ప్రైవేటు స్కూళ్ల ఏర్పాటుకు ఫాస్ట్ ట్రాక్ అనుమతుల మంజూరుకు చర్యలను చేపట్టాలని రాష్ట్రాలకు నీతి ఆయోగ్ సూచించింది. తాజాగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పాఠశాల విద్యాశాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన వర్చువల్ సమావేశంలో నీతి ఆయోగ్ అధికారులు ఈమేరకు సూచనలు చేశారు.

**ఆ సర్టిఫికెట్లకు బదులుగా ప్రత్యక్ష పరిశీలన**

కొత్తగా ప్రైవేటు స్కూలు ఏర్పాటు చేయాలని భావించే వారు సమర్పించాల్సిన నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ల(ఎన్‌ఓసీ) సమాచారంపై అన్ని రాష్ట్రాలను నీతి ఆయోగ్ అధికార వర్గాలు ఆరాతీశాయి. స్కూలు పెట్టేవాళ్లు పోలీసు, మున్సిపల్, అగ్నిమాపక, ఆర్‌అండ్‌బీ, ఇతరత్రా విభాగాల నుంచి ఎన్‌ఓసీ సర్టిఫికెట్లను తీసుకొని తమకు సమర్పిస్తారని రాష్ట్రాల విద్యాశాఖ అధికారులు వివరించారు. వారితో నిర్దిష్ట మొత్తంలో పోస్టాఫీస్ ఫిక్సడ్ డిపాజిట్ కూడా చేయించుకుంటామని చెప్పారు. ఈవివరాలన్నీ తెలుసుకున్న నీతి ఆయోగ్ అధికారులు, ప్రైవేటు స్కూళ్ల ఏర్పాటు అనుమతులతో ముడిపడిన అనవసర నిబంధనలు, అనవసర సర్టిఫికెట్లను తొలగించాలని రాష్ట్రాల విద్యాశాఖలకు సూచించారు. ఇందుకు బదులుగా ప్రైవేటు స్కూలు ప్రారంభమైన తర్వాత నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను పాటిస్తున్నారా? విద్యా బోధనా ప్రమాణాలను అనుసరిస్తున్నారా? అనేది ప్రత్యక్ష పరిశీలనలతో తెలుసుకోవాలని వాటికి నిర్దేశించారు. ఈ అంశంపై త్వరలోనే కేంద్ర ప్రభుత్వానికి నీతి ఆయోగ్ సమగ్ర సిఫారసులను అందించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

**ప్రైవేటు స్కూలు ఏర్పాటుకు ఏమేం కావాలి?**

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ప్రైవేటు స్కూలు ఏర్పాటు చేయాలని భావించే వారు పలు అనుమతులు, ఎన్‌ఓసీ సర్టిఫికెట్లను పొందాల్సి ఉంటుంది. విద్యాశాఖ, పోలీసు, మున్సిపల్, అగ్నిమాపక, ఆర్‌అండ్‌బీ, ఇతరత్రా విభాగాల నుంచి ఎన్‌ఓసీ సర్టిఫికెట్లను తీసుకోవడం తప్పనిసరి. ప్రైవ్టటు స్కూలు ఏర్పాటుకు అనుమతిని కోరుతూ విద్యాశాఖకు దరఖాస్తు, పత్రాలను సమర్పించే క్రమంలో రూ.25వేల నుంచి రూ.50వేల పోస్టాఫీస్ ఫిక్సడ్ డిపాజిట్‌ను కూడా చూపించాలి. స్కూలు నడిచినంత కాలం ఈ ఫిక్సడ్ డిపాజిట్‌ను విత్‌డ్రా చేయడానికి వీలుండదు. తెలంగాణలో ప్రైవేటు స్కూలు ఏర్పాటు కోసం కనీసం 1000 చదరపు మీటర్ల క్రీడా మైదానం ఉండాలి. అయితే ఈ నిబంధనలో కీలక మార్పు చేశారు. దీని ప్రకారం, క్రీడా మైదానం కోసం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ), మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల నుంచి స్థలాన్ని లీజుకు తీసుకున్నా స్కూలు ఏర్పాటుకు అనుమతి ఇస్తారు. రాష్ట్రంలో స్కూలు ఏర్పాటు కోసం పెద్దగా స్థలాన్ని కలిగి ఉండాల్సిన అవసరం కూడా లేదు. ఈమేరకు రెండు కీలక నిబంధనలను సరళతరం చేసినందుకు తెలంగాణ రాష్ట్రాన్ని నీతి ఆయోగ్ అధికార వర్గాలు అభినందించాయి.

**ప్రైవేటు స్కూళ్లపై ఫోకస్ అందుకోసమే**

ప్రస్తుతం మనదేశంలో మొత్తం 14.72 లక్షల స్కూళ్లు ఉన్నాయి. వీటిలో ప్రైవేటు స్కూళు కేవలం 23 శాతమే. అందుకే రాబోయే కొన్నేళ్లలో ప్రైవేటు స్కూళ్ల సంఖ్య వీలైనంత మేరకు పెరిగేలా అన్ని రాష్ట్రాల్లో అనుకూల వాతావరణాన్ని సృష్టించాలని నీతిఆయోగ్ భావిస్తోంది. ఇందులో భాగంగానే వాటికి అనుమతులను మంజూరు చేసే ప్రక్రియను సులభతరం, వేగవంతం చేయాలని రాష్ట్రాలకు సూచిస్తోంది. 2035 సంవత్సరంకల్లా ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల స్థూల నమోదు నిష్పత్తి (+జు=)ని ప్రస్తుతమున్న 30 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని జాతీయ విద్యా విధానం సిఫారసు చేస్తోంది. దేశంలో పాఠశాల విద్య ఎంత బలంగా ఉంటే, ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల అడ్మిషన్లు అంతగా పెరుగుతాయి. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల భాగస్వామ్యం లేకుండా 50 శాతం లక్ష్యాన్ని చేరుకోవడం కష్టమని కేంద్ర సర్కారు భావిస్తోంది.

## అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాను పట్టుకున్న ఎన్‌సీబీ

అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాను పట్టుకున్నట్లు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. ముంబయిలో 1,745కోట్ల విలువైన 349కిలోల హై-గ్రేడ్ కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు అమిత్ షా ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. మాదకద్రవ్యాలను సరఫరా చేసే ముఠాలను నిర్దాక్షిణ్యంగా అణిచివేయాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు చెప్పారు. చీజదీ ఓ చిన్న సరుకు ఆధారంగా వెళ్లి భారీ డ్రగ్స్ నెట్‌వర్క్‌ను ఛేదించటం 'బాటమ్-టు-టాప్' విధానానికి ఓ అద్భుత ఉదాహరణ అని అమిత్ షా పేర్కొన్నారు. దీనిని ఒక అంతర్జాతీయ డ్రగ్ కార్టెల్‌పై సాధించిన ఒక పెద్ద విజయంగా ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా చీజదీ బృందాన్ని అభినందించారు. దావూద్ ఇబ్రహీం ప్రధాన అనుచరుడు, డ్రగ్ ట్రాఫికర్ సలీం డోలాను తుర్కియే నుంచి భారత్‌కు తరలించిన కొన్నిరోజులకే భారీ మొత్తంలో డ్రగ్స్ పట్టుబడటం చర్చనీయాంశంగా మారింది. "మాదకద్రవ్యాల ముఠాను నిర్దాక్షిణ్యంగా అణచివేయడానికి నిశ్చయించుకున్నాం. ముంబయిలో రూ.1,745 కోట్ల విలువైన 349 కిలోల అత్యంత నాణ్యమైన కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నాం. ఫలితంగా ప్రధాన అంతర్జాతీయ మాదకద్రవ్యాల ముఠాపై నార్కోటిక్స్ బ్యూరో ఉక్కుపాదం మోపింది. ఇది బాటమ్ టు టాప్ విధానానికి ఒక ఉదాహరణ. ఈ విధానంలో ఏజెన్సీ ఒక చిన్న సరుకును గుర్తించి దాని ఆధారంగా ఒక భారీ నెట్‌వర్క్‌ను పట్టుకుంది. ఈ అద్భుతమైన విజయానికి ఎన్‌సీబీ బృందానికి అభినందనలు." ఇదిలా ఉండగా మోస్ట్ వాంటెడ్ డ్రగ్ స్మగ్లర్, దావూద్ ఇబ్రహీం ప్రధాన అనుచరుడు మహ్మద్ సలీం డోలాను భారత్‌కు అప్పగించింది తుర్కియే. ఇస్తాంబుల్ నుంచి అతడిని ప్రత్యేక విమానంలో దిల్లీకి తీసుకొచ్చారు. 'ఆపరేషన్ గ్లోబల్ హంట్' కింద అంతర్జాతీయ, భారత నిఘా సంస్థలతో సమన్వయంతో ఈ ఆపరేషన్ చేపట్టారు. భారత నిఘా ఏజెన్సీలు ఇచ్చిన సమాచారంతో తుర్కియే పోలీసులు శనివారం అతడిని అదుపులోకి తీసుకున్నాయి. గతంలోనే సలీం డోలాపై భారత్ రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసింది. ప్రస్తుతం సలీంను నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో అధికారులు విచారిస్తున్నారు. గతేడాది జూన్‌లో సలీమ్ డోలా కుమారుడు తాహెర్ యూఏఈలో పట్టుబడ్డాడు. తాహెర్‌ను కూడా యూఏఈ నుంచి భారత్‌కు తీసుకొచ్చి విచారించారు. ఈ క్రమంలోనే సలీమ్ డోలా ఆచూకీ లభించినట్లు సమాచారం. సలీం డోలాను విజయవంతంగా భారత్‌కు తీసుకురావడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో అధికారులను ప్రశంసించారు. డ్రగ్స్ మాఫియా కింగ్‌పిన్‌లకు ప్రపంచంలో ఏ మూలనా రక్షణ దొరకదని అమిత్ షా హెచ్చరించారు. కాగా, రెండు రోజుల క్రితమే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో భారీగా డ్రగ్స్‌ను పట్టుకున్నారు. 11.4 కిలోల క్రిస్టల్‌మెత్‌ను స్వాధీనం చేసుకున్నామని, దీని విలువ రూ.11.4 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. రైల్వేస్టేషన్‌లో డీఆర్‌ఐ అధికారులు తనిఖీలు చేపట్టగా, ట్రాలీ బ్యాగులతో అనుమానాస్పదంగా వస్తున్న ఇద్దరు మహిళలను గమనించారు. వారిని ఆపి తనిఖీలు చేపట్టగా బ్యాగుల్లో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి.

# రాష్ట్రంలో శాంతి భద్రతల కోసం అహర్నిశలు కృషి చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

నేరాలు జరిగే తీరులోనూ మార్పులు వస్తున్నాయన్నారు. నేరగాళ్లు కొత్త కొత్త టెక్నాలజీని వాడుతూ, మోసాలకు పాల్పడుతున్నారన్నారు. వారు అనుసరిస్తున్న టెక్నాలజీ పోలీసులకు కూడా సవాలు విసురుతుందని చెప్పారు. "నేరాల దర్యాప్తులో తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఉత్తమ పని తీరు కనబరిచారు. మారుతున్న పరిస్థితుల్లానే నేరాలు జరగుతున్న తీరు కూడా మారింది. నేరగాళ్లు సైతం కొత్త సాంకేతికతను వాడుతూ నేరపూరిత చర్యలకు పాల్పడుతున్నారు. ఇది పోలీసులకు సవాల్?గా మారింది. శాంతి భద్రతల సమస్య రాకముందే అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఎన్నికేసులు పెట్టినా మాదక ద్రవ్యాల ముఠాలు కూడా విస్తరిస్తున్నాయి. డ్రగ్స్ నియంత్రణలో ఈగల్ టీం ఎంతో కృషి చేస్తోంది"

ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ చివరి దశకు చేరుకుంది : ఫోన్? ట్యాపింగ్ కేసులో విచారణ చివరి దశకు చేరుకుందని డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ఆ కేసును ప్రస్తుతం సిట్ విచారిస్తుందన్నారు. గతంలో హైదరాబాద్ సీపీగా ఉన్నప్పుడే ఆ కేసు గురించి తనకు తెలుసని ఆయన వివరించారు. త్వరలో ఫోన్? ట్యాపింగ్ కేసును సమీక్షించి తుది ఛార్జిషీట్ ఫైల్ చేస్తామని సీవీ ఆనంద్ తెలిపారు.

అంతకు ముందు కుటుంబ సభ్యులతో కలిసి డీజీపీ కార్యాలయంలో సీవీ ఆనంద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు వేదపండితులు ఆశీర్వచనం అందించారు. డీజీపీగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సీవీ ఆనంద్?కు పోలీసుశాఖ ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

**కీలక విభాగాల్లో సేవలు**

1991 ఐపీఎస్ బ్యాచ్‌నకు చెందిన సీవీ ఆనంద్ హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పదవి నుంచి ఇటీవలే పదోన్నతి పొందారు. హెడ్ ఆఫ్ పోలీస్ ఫోర్స్‌గా(డీజీపీగా) ఇవాళ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన పోలీస్ శాఖలోని పలు కీలక విభాగాల్లో సేవలందించారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా రెండు విడతల్లో పనిచేశారు. ఇంతవరకు డీజీపీగా ఉన్న శివధర్ రెడ్డి పదవీకాలం గురువారంతో ముగియడంతో సీవీ ఆనంద్?ను ప్రభుత్వం నూతన పోలీస్? బాస్?గా నియమించింది.

ఇటీవలే యూపీఎస్సీ (యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్) డీజీపీ పోస్టుకు అర్హులైన ఐపీఎస్ అధికారుల జాబితాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పంపించిన విషయం తెలిసిందే. ఆ జాబితాలో సీవీ ఆనంద్‌తో పాటు 1994 బ్యాచ్‌కు చెందిన వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్యమిశ్రా ఉన్నారు. ఈ ముగ్గురిలో అత్యంత సీనియర్ అయిన సీవీ ఆనంద్‌ను డీజీపీగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

**చిన్ననాటి నుంచే క్రమశిక్షణకు మారుపేరుగా**

నూతన డీజీపీగా నియమితులైన సీవీ ఆనంద్ రంగారెడ్డి జిల్లాలోని హయత్‌నగర్ సమీపంలోని కుంట్లూరు గ్రామంలో ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. ఆయన బాల్యం నుంచే ఎంతో క్రమశిక్షణగా పెరిగారు. తండ్రి దామోదర్ రెడ్డి ప్రభుత్వ అధికారి కావడంతో పరిపాలనపై చిన్ననాటి నుంచే అవగాహన ఏర్పడింది. ప్రముఖ స్కూళ్లలో ఒకటైన హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో చదువుకున్నారు. నిజాం కాలేజీలో డిగ్రీ, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీజీ విద్యను పూర్తి చేశారు. అనంతరం 1991లో సివిల్స్? పరీక్ష రాసి ఐపీఎస్ అధికారిగా ఎంపికయ్యారు.

**పోలీసింగ్‌లో ఎన్నో మార్పులకు ఆధ్యుడు**

సీవీ ఆనంద్ తన కెరీర్ ప్రారంభంలోనే 10 సంవత్సరాల పాటు వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్ లాంటి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించడం ఆయనలోని పోరాట పటిమను చాటింది. ప్రాణాలకు తెగించి మరీ కీలక ఆపరేషన్లను లీడ్ చేసినందుకుగాను ఆయనకు 2002లోనే ప్రెసిడెంట్ గ్యాలెంటరీ మెడల్ అందుకున్నారు. హైదరాబాద్ ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ విభాగాల్లో ఆయన ప్రవేశపెట్టిన పలు కీలక మార్పులు నేటికీ ఆదర్శంగా ఉన్నాయి.

నగరంలోని రోడ్లపై ప్రమాదాలను తగ్గించేందుకు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలను పెంచి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకున్నారు. అందుబాటులో ఉన్న సాంకేతికతను వాడుకుంటూ ఈ-చలాన్, స్పీడ్ గన్ వ్యవస్థలను ప్రాచుర్యంలోకి తెచ్చారు. సైబరాబాద్ కమిషనర్‌గా పనిచేస్తున్న సమయంలో షీ టీమ్స్, షీ షటిల్స్ తదితర వినూత్న కార్యక్రమాలతో ఐటీ కారిడార్‌లో మహిళలకు భరోసానిచ్చారు. ఎండలో విధులు నిర్వహించే కానిస్టేబుళ్లకు సన్ గ్లాసెస్ పంపిణీ చేయడమే కాకుండా అనేక కీలక సంస్కరణలకు ఆద్యుడిగా నిలిచారు.

# దడ పుట్టిస్తున్న ధరలు

-మొదటిపేజీ తరువాయి

కొన్ని రోజులుగా రూ.350 వరకు వసూలు చేస్తుండటం గమనార్హం. మరొకటి 'పీక్ అవర్స్' పేరుతో కొన్ని రూట్లలో అమాంతంగా ధరలు ఒక్కసారిగా పెరుగుతున్నాయి.

**డ్రైవర్లతో ఇబ్బందులు సరేసరి**

క్యాబ్ బుక్ అయ్యాక గ్యాస్, డీజిల్ కొరత ఉందని కొంతమంది డ్రైవర్లు అదనంగా వసూలు చేస్తున్నారు. డెస్టినేషన్‌కు చేరుకున్నాక మరిన్ని డబ్బులు అడగడం ఇప్పుడు షరామామూలైంది. క్యాబ్ బుక్ అయ్యాక ప్రయాణికుడికి ఫోన్ చేసి డెస్టినేషన్ అడిగి అంత దూరం రావాలంటే ఎక్కువ ఇవ్వాలని వినియోగదారుడిని కోరుతున్నారు. తెల్లవారుజామున, రాత్రి వేళల్లో రైల్వేస్టేషన్లు, ఎయిర్‌పోర్టు వంటి అత్యవసర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులనే లక్ష్యంగా చేసుకుని యాప్‌లో చూపించిన దాని కంటే రెండింతలు, కొందరు డ్రైవర్లు అంతకంటే ఎక్కువే డిమాండ్ చేస్తున్నారు.

**యాప్‌లో ముందు చూపిన దాని కంటే ఎక్కువ**

తమకు ఈ రేట్లు గిట్టుబాటు కావడం లేదంటూ కొన్నిసార్లు డ్రైవర్లు ఏసీ ఆన్ చేసేందుకూ నిరాకరిస్తున్నారు. అదనంగా చెల్లిస్తామని చెబితేనే ఏసీ ఆన్ చేస్తున్నారు. డ్రాపింగ్ పాయింట్ చేరాక ఏవో కారణాలు చెప్పి యాప్‌లో చూపిన ధర కంటే ఎక్కువ వసూలు చేస్తున్నట్లు అధిక సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయి.

**ఈ జాగ్రత్తలు అవసరం**

ప్రయాణం చేసే ముందు యాప్‌లో పేర్కొన్న ధరను ఒకటికి రెండుసార్లు చెక్? చేసుకోవాలి. ముందే ధరపై డ్రైవర్‌కు సమాచారం ఇవ్వడం వల్ల ఎక్కువ ధర వసూలుకు ఎలాంటి అవకాశం ఉండదు. అదనంగా చెల్లించాలంటే వెంటనే కుదరదని చెప్పాలి. నచ్చక ట్రిప్పు క్యాన్సిల్ చేస్తే కారణాలు యాప్‌లో కచ్చితంగా పేర్కొనాల్సి ఉంటుంది. దీనివల్ల



డ్రైవర్‌కు రేటింగ్ తగ్గడం మొదలవుతుంది. ప్రతీసారి ఒకే యాప్ సేవలను ఉపయోగించకుండా వేర్వేరు యాప్‌లు వాడటం వల్ల ట్రిప్పులపై డిస్కౌంట్ లభిస్తుంది. క్యాబ్‌ల అధిక ధరలపై హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు అధికారి సి.రమేశ్‌ను ఈటీవీ భారత్? సంప్రదించగా, ఈ అంశంపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**ఎల్‌పీజీ కొరత ప్రభావం**

హైదరాబాద్?లోని మెజారిటీ ఆటోలు ఎల్‌పీజీపై ఆధారపడి నడుస్తాయి. గ్యాస్ దొరకకపోవడం వల్ల డ్రైవర్లు గంటల తరబడి బంకుల వద్ద వేచి ఉండాల్సి వస్తోంది. ఇది ప్రయాణికులపై ధరల భారాన్ని మరింత ఎక్కువగా పెంచడానికి కారణమవుతోంది.

**ప్రస్తుత ధరల అంచనా చూస్తే :**

ఆటోలు : సాధారణంగా మొదటి 2 కిలోమీటర్లకు కనీస ఛార్జీ రూ.20గా వసూలు చేస్తారు. అయితే ప్రస్తుతం రద్దీ సమయాల్లో లేదా డిమాండ్‌కు అనుగుణంగా 3 కిలోమీటర్ల దూరానికి గతంలో రూ.50 నుంచి 60 ఉండే ఛార్జీ, ఇప్పుడు దాదాపు రెట్టింపు అవుతోంది.

**క్యాబ్‌లు**

రద్దీ సమయాల్లో 10 కిలోమీటర్ల ప్రయాణానికి ఛార్జీలు గణనీయంగా పెరగడం ప్రయాణికుల్లో ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది.

# మెదక్‌లో ప్రోటోకాల్ రచ్చ

**మెదక్ :** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం ఒకప్పుడు కమ్యూనిస్టుల కంచుకోట. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ పాగా వేసింది. ఇక 2014 నుంచి బీఆర్ఎస్ వరుసగా గెలిచి హ్యాట్రిక్ కొట్టింది. ప్రస్తుతం కారు పార్టీ తరపున సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి. కానీ?. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో?.ఇక్కడ తరచూ ప్రోటోకాల్ వివాదాలు రేగుతున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్న ఇతర నియోజకవర్గాల్లో ఇలాంటి గొడవలు పెద్దగా లేకున్నా?.నర్సాపూర్‌లో మాత్రం రచ్చో రచ్చస్య అన్నట్టుగా ఉంటోందట. రెండేళ్ల క్రితం అప్పటి ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ నియోజకవర్గంలో బడిబాట కార్యక్రమానికి వచ్చారు. అప్పుడు కాంగ్రెస్ ఇన్ఛార్జ్ రాజిరెడ్డికి స్కూల్ లో ఓ రూమ్‌కి రిబ్బన్ కట్‌చేసే అవకాశాన్ని మంత్రి సురేఖ ఇవ్వడాన్ని ఎమ్మెల్యే సునీత వ్యతిరేకించారు. ఎటువంటి ప్రోటోకాల్ లేని రాజిరెడ్డితో క్లాస్ రూమ్ ఎలా ఓపెనింగ్ చేయిస్తారన్నది ఎమ్మెల్యే అభ్యంతరం. ఆ సమయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగాయి. ఆ తర్వాత కూడా ప్రతి సందర్భంలో ఎక్కడో ఒకచోట ప్రోటోకాల్ రగడ నడుస్తూనే ఉంది. ఇక తాజాగా ఇన్ఛార్జ్ మంత్రి వివేక్ నర్సాపూర్ పర్యటనలో ప్రోటోకాల్ వివాదం చినికి చినికి గాలి వానలా మారింది. నియోజకవర్గంలో అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదన్న ఎమ్మెల్యే వాదనతో రచ్చ జరిగింది. గతంలో ఇదే అంశంపై అసెంబ్లీ స్పీకర్‌కు కూడా ఫిర్యాదు చేశారామె. నియోజకవర్గంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలోనూ ప్రోటోకాల్ అంశంతో మొదలైన గొడవ చివరికి రాజకీయ విమర్శల వరకు వెళ్లింది. దీంతో ఇప్పుడు నియోజకవర్గంలోని అధికారులు ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించాలంటేనే హడలిపోతున్నారట.ఏ కార్యక్రమంలో






ఏమవుతుందోనని ఆందోళన పెరుగుతోంది. మంత్రి వివేక్, ఎమ్మెల్యే సునీత వర్గాల మధ్య గొడవ జరిగినప్పుడు జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ రంగంలోకి దిగి నేతలకు నచ్చజెప్పేందుకు యత్నించినా ఫలితం లేదంటే సమస్య ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చని అంటున్నారు పరిశీలకులు. అయితే ప్రోటోకాల్ సమస్యపై ఎమ్మెల్యే సునీత చేస్తున్న పోరాటం కరెక్టేనన్నది బీఆర్ఎస్ వెర్షన్. కానీ? కాంగ్రెస్ నాయకులు మాత్రం ఎమ్మెల్యే వైఖరిని తప్పుపడుతున్నారు. మంత్రి మాట్లాడుతుంటే? మధ్యలో ఓ ప్రజాప్రతినిధి కలగజేసుకుని కార్యక్రమాన్ని డిస్టర్బ్ చేయడమేంటని ప్రశ్నిస్తున్నారు అధికార పార్టీ నాయకులు. మంత్రి హోదాలో ఉన్న వ్యక్తికి ఎమ్మెల్యే ఇచ్చే గౌరవం ఇదేనా అని కౌంటర్ ఇస్తున్నారు. ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే సమయంలో తాము ఏమీ అనలేదని?ఆమె అడిగిన ప్రశ్నలకు మంత్రి బదులిస్తుంటే అంత రాద్ధాంతం చేయాల్సిన అవసరం ఏముందన్నది కాంగ్రెస్ వాదన.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో? ఎంత మాత్రం ప్రోటోకాల్ పాటించారో? సునీతా లక్ష్మారెడ్డి ఒక్కసారి గుర్తుకు తెచ్చుకుంటే మంచిదన్నది కాంగ్రెస్ వెర్షన్. నర్సాపూర్ నియోజకవర్గంలో పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ మెరుగైన స్థానాలు సాధించడం, ఎమ్మెల్యే స్వగ్రామం గోమారంలో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థే సర్పంచ్ గా గెలవడం, మున్సిపల్ ఎన్నికల్లోనూ నర్సాపూర్ మున్సిపాలిటీని అధికార పార్టీ కైవసం చేసుకోవడంతో ఎమ్మెల్యే సునీత ఫ్రస్టేషన్‌లో ఉన్నారంటూ ప్రచారం చేస్తోంది కాంగ్రెస్. తాను కాంగ్రెస్‌ను వీడిన తర్వాత బలహీనంగా కనిపించిన పార్టీ క్యాడర్? ఆవుల రాజిరెడ్డి రాక తర్వాత బలపడటాన్ని ఆమె జీర్ణించుకలేకపోతోందంటూ ప్రచారం చేసుకుంటున్నారు హస్తం నేతలు. నియోజకవర్గంలోనూ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కంటే అధికారులు కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జ్ ఆవుల రాజిరెడ్డికే ప్రాధాన్యం ఇస్తున్నారట. ఈ పరిస్థితుల్లో ప్రోటోకాల్ రచ్చ ఇప్పట్లో ఆగేలా కనిపించడం లేదని అంటున్నారు పరిశీలకులు. ప్రభుత్వ కార్యక్రమాల కోసం మంత్రులు వచ్చిన ప్రతిసారి గొడవ జరగడం కామన్ అయిపోతోంది. దీంతో?అఫీషియల్ ప్రోగ్రామ్స్ అంటేనే హడలిపోతున్నారట ప్రభుత్వ అధికారులు.

## జూన్ 2 నాటికి జర్నలిస్టుల సమస్య పరిష్కారం

**హైదరాబాద్ :** అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం , చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్, జర్నలిస్ట్స్ హౌసింగ్, డెక్కన్ జర్నలిస్ట్స్ , తెలంగాణ హౌసింగ్ సొసైటీలతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే పలు సందర్భాలలో ఇచ్చిన హామీల మేరకు అందరి అభిప్రాయాలను సేకరించి వచ్చేనెల 2వ తేదీనాటికి ఒక కొలిక్కి తీసుకువస్తామని వెల్లడించారు. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలు ఎప్పుడు ఏర్పాటయ్యాయి, అందులో సభ్యుల సంఖ్య, సభ్యత్వానికి అర్హతలు, ఇతర అన్ని అంశాలపై మంత్రిగారు సొసైటీ సభ్యులు అడిగి తెలుసుకున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ మినహా మిగిలిన మూడు సొసైటీలలో సుమారు 2,424 మంది అర్హులైన జర్నలిస్టులు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. జర్నలిస్టులు అందరూ ఒకేతాటిపై ఉంటే సమస్యల పరిష్కారం సులువు అవుతుందని, అన్ని సొసైటీలు కలిపి ఒకే వేదికపైకి వచ్చి జేఏసీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జర్నలిస్టు సంఘాలలో సభ్యులు కాని అర్హులైన జర్నలిస్టులకు కూడా ఇళ్ళ స్థలాలు ఇస్తామని చెబుతూ ఎలాంటి విమర్శలకు, అనుమానాలకు తావు లేకుండా ఇళ్ల స్థలాల మంజూరు జరిగేలా అందరూ సహకరించాలని కోరారు. గతంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదేనని తేల్చిచెప్పారు. ఇప్పటి ప్రజా ప్రభుత్వం వచ్చాక 18 ఏళ్లుగా పరిష్కారం కాని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఇళ్ల సమస్యను కొలిక్కి తీసుకువచ్చి రవీంద్ర భారతిలో జర్నలిస్టుల కుటుంబాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి భూమి అప్పగించినప్పటికీ న్యాయవివాదాల కారణంగా సమస్య మళ్లీ మొదటికి వచ్చిందని ఈ సందర్బంగా మంత్రి గుర్తు చేశారు. జర్నలిస్ట్‌ల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఇళ్ల సమస్యను పరిష్కరించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకొని జూన్ 2వ తేదీ నాటికి కొలిక్కి తీసుకువస్తామని తెలిపారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు సానుకూల దృక్పథంతో ఉన్నారని ఫ్యూచర్ సిటీలో ఎమ్మెల్యేలు, బ్యూరో క్రాట్స్‌తో పాటే హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు. 18 సంవత్సరాల క్రితమే ఇంటి స్థలాల కోసం ప్రతిసభ్యుడు రెండు లక్షల రూపాయిల చొప్పున చెల్లించారని దీనిని దృష్టిలో పెట్టుకొని ఇళ్ల స్థలాల కేటాయింపులో తమ సొసైటీకి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులు మంత్రికి విన్నవించారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వారికి సూచన ప్రాయంగా వెల్లడించి సొసైటీలో ఒక తీర్మానం చేసి ప్రభుత్వానికి అందజేయాలని సూచించారు. సమావేశంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమీషనర్ జి. ముకుంద రెడ్డి, సిపీఆర్వో మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టకు వెళ్లొస్తుండగా ఘోర ప్రమాదం

**హైదరాబాద్ :** ఔటర్ రింగ్‌రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురు దుర్మరణం చెందారు. ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెంబర్-16 సమీపంలో ఆగి ఉన్న లారీని టీఎస్? 23 ఎఫ్ 2298 నెంబర్ వాగనార్ కారు వెనక నుంచి ఢీకొట్టడంతో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. కారులో మొత్తం ఏడుగురు ప్రయాణిస్తున్నారు. శ్రీనివాస్, శివ, లాస్య, కృష్ణచంద్ర, మాధవ్, రిషిఖలు స్పాట్‌లోనే చనిపోగా, శ్వేత అనే మహిళకు గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న వారు గుర్తించి పోలీసులకు, అంబులెన్స్‌కు సమాచారం అందించడంతో ఆమెను దగ్గర్లోని ఆస్పత్రికి తరలించారు. మృతులందరూ ఒకే కుటుంబానికి చెందిన వారని పోలీసులు తెలిపారు. వారి స్వస్థలం సిరిసిల్లగా గుర్తించారు. హైదరాబాద్‌లో స్థిరపడ్డారని, యాదగిరిగుట్టకు వెళ్లి వస్తుండగా ఘోర ప్రమాదం జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు.

మృతుల వివరాలు : 1. శ్రీనివాస్ 2. శివ 3. లాస్య 4. కృష్ణచంద్ర 5. మాధవ్ 6. రిషిఖ 7. శ్వేతకు గాయాలు కాగా, ఆసుపత్రికి తరలించారు.

-శ్రీనివాసులు, లారీ డ్రైవర్

"చౌటపల్లి నుంచి నంద్యాలకు నూకల లోడు తీసుకెళ్తున్నాం. సరిగ్గా 4 గంటలకు లారీ బ్రేకుల లైనింగ్? పట్టుకుంటే పక్కకు ఆపి దిగి చూస్తున్నాను. తాడు ఊడిపోతే క్లీనర్? బండి పైకి ఎక్కి సరి చేస్తున్నాడు. కేవలం ఐదు నిమిషాల్లోనే వెనక నుంచి కారు వచ్చి ఢీ కొట్టింది. మేం చూసేసరికి కారు కింద ఇరుక్కుపోయింది. ప్రయత్నం చేసినా బయటకు రాలేదు. కారులో ఏడుగురు ఉన్నారు. ఆరుగురు చనిపోయారు. ఒకరిని ఆసుపత్రికి తరలించారు" -శ్రీనివాసులు, లారీ డ్రైవర్

## బీఆర్ఎస్‌లో సెగలు పుట్టిస్తున్న టిఆర్ఎస్

-మొదటిపేజీ తరువాయి

ఇచ్చింది. ఇప్పుడు తాజాగా కల్వకుంట్ల కవిత సొంతంగా పార్టీ పెట్టడం.. దానికి బీఆర్ఎస్ వదులుకున్న టిఆర్ఎస్ గా నామకరణం చేయడం.. వివాదాలు ఎదురు కాకుండా తెలంగాణ రాష్ట్ర సేనగా నామకరణం చేయడం ఎలక్షన్ కమిషన్ కూడా ఆమోద ముద్ర వేయడంబీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్ కు మింగుడు పడని వ్యవహారంగా మారింది. ఇది పార్టీలో పెను ప్రకంపనలు సృష్టించబోతుందా..? కవిత టిఆర్ఎస్ కొత్త చరిత్ర లిఖించబోతుందా.. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో బడా నాయకులు కొందరు కవిత పెట్టిన టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లేందుకు వ్యూహాలు సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. స్వతహాగా ఎదుగుదామని భావిస్తూ టిఆర్ఎస్ నామాన్ని వీడకుండా కవితక్క పార్టీలో కంటిన్యూ చేయడానికి చప్ప కింద నీరులా కొందరు నేతలు పొలు కదుపుతున్నారు. ఒక్కసారి వివరాల్లోకి వెళితే.. నిన్నటి నీడలు.. తెలంగాణ ఉద్యమంలో, బీఆర్ఎస్ పార్టీలో కల్వకుంట్ల కవిత పాత్ర తీసిపారవేయలేనిది. ఉద్యమ నాయకుడు, తర్వాత కాలంలో రెండు విడతల ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని వెళ్ళిన కేసీఆర్ కూతురుగా రంగ ప్రవేశం చేసినప్పటికీ పార్టీ కోసం తన సోదరుడితో సమానంగా పోరాడిన ఘన చరిత్ర కవితకు ఉంది. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమ సమయంలో కల్వకుంట్ల కవిత మహిళలందరిని ఒక గొడుగు కిందికి తెచ్చేందుకు

ఎన్నుకున్న బతుకమ్మ సందడి, ఈ క్రమంలో వెలుగులోకి వచ్చిన బతుకమ్మ పాటలు తెలంగాణ ఉద్యమానికి ఎంతో ఊపు తెచ్చాయి. తన ఉద్యోగాన్ని వదులుకొని కుటుంబానికి కూడా సమయం ఇవ్వకుండా పూర్తి సమయాన్ని ఉద్యమం కోసం కేటాయించారు కవిత. తెలంగాణ జాగృతి పేరుతో ఆమె చేసిన పోరాటం తెలంగాణ ఉద్యమంలో గుర్తిండి పోయే ఘట్టం. ఇక తర్వాత కాలంలో నిజామాబాద్ ఎంపీగా, ఎమ్మెల్సీగా ఆమె పార్టీ కోసం అంకితభావంతో పనిచేశారు. కానీ రాజకీయ కుట్రలు ఆమెను రాజకీయంగా దెబ్బతీశాయి. ఇక్కడ కెసిఆర్ ను , ఢిల్లీలో కేజ్రీవాల్ ను టార్గెట్ చేసిన బిజెపి కవితను జైల్లో పెట్టడంతో కథ మరో మలుపు తిరిగింది. ఈ మొత్తం రాజకీయ ప్రకంపనల్లో సుడిగాలిలా చిక్కి చివరకు గాయపడ్డ పులిలా బయటకు దూకింది. ఇక్కడే అసలు కథ ఆరంభమైంది..

**దెబ్బతిన్న పులిలా..**

ఎన్నో నెలలు జైలు జీవితాన్ని అనుభవించిన కల్వకుంట్ల కవిత బయటకు వచ్చిన తర్వాత దెబ్బతిన్న పులిలా మారింది. అయితే దురదృష్టవశాత్తు సొంత పార్టీలో, సొంత కుటుంబంలో కూడా ఆయనకు ఆదరణ కరువైంది. పార్టీ వ్యవహారాలకు ఆమెను దూరంగా పెట్టడం, ఆస్తులపరమైన వివాదాలు తదితర అంశాలతో ఆదరణ కోల్పోయి విసిగి వేజారిన కల్వకుంట్ల కవిత బహిరంగంగానే తన అసంతృప్తిని వెళ్లగక్కుతూ కెసిఆర్ కు లేఖ రాశారు. ఈ క్రమంలో ఆమె పార్టీ నుంచి బహిష్కరించబడ్డారు. దీనితో దెబ్బతిన్న ఈ సింహం తనదైన ముద్రవేయాలని సంకల్పించుకుంది. ప్రజల్లో తనకు ఉన్న ఆదరణ ఏమిటో తెలుసుకోవాలని నిర్ణయించుకుంది. అందులో భాగంగానే సొంత పార్టీ పెడతానని గత కొంతకాలంగా చెబుతూ వచ్చిన కవితకు కోర్టు నుంచి కూడా క్లీన్ చీట్ రావడంతో ఆమె మార్గం మరింత సుగమమైంది. ఇక ఎవరు చెప్పినా వినేది లేదు అంటూ పార్టీని పెట్టారు. అంతేకాకుండా తగ్గేదేలే అంటూ బీఆర్ఎస్ జారవిడుచుకున్న టిఆర్ఎస్ నే తన పార్టీకి నామకరణం చేశారు. న్యాయపరమైన వివాదాలు రాకుండా తెలంగాణ రాష్ట్ర సమితి అని పెట్టుకోకుండా తెలంగాణ రాష్ట్ర సేనగా నామకరణం చేసి తన తెలివితేటలను చాటుకున్నారు. దీనితో అభ్యంతరం కూడా వ్యక్తం చేయలేని పరిస్థితికి బీఆర్ఎస్ చేరిపోయింది. భారీగా హాజరైన జన సందోహం మధ్య మొత్తానికి మరో టిఆర్ఎస్ ఆవిష్కరించడం విశేషం.

# అభివృద్ధి పనులపై సుడిగాలి పర్యటన

**గోదావరిలో స్వచ్ఛ జలాలు ఉండేలా చర్యలు.**
**పట్టణ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి.**
**ప్రభుత్వ భవనాల్లో గాలి, వెలుతురు సౌకర్యాలు మెరుగ్గా ఉండాలి.**
**మంథనిలో విస్తృతంగా పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు.**

**అగ్నిధారన్యూస్ మంథని, మే-01:**

మంథని పట్టణ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం మంథని పట్టణంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గోదావరి నదిని సందర్శించిన మంత్రి, నదిలో స్వచ్ఛమైన నీరు ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నిర్మాణంలో ఉన్న కొత్త మున్సిపల్ కార్యాలయాన్ని పరిశీలించారు. భవన నిర్మాణంలో కొన్ని మార్పులు చేయాలని సూచించారు. ప్రతి గది స్పష్టంగా కనిపించేలా ఉండాలని, విశాలంగా గాలి, వెలుతురు వచ్చే విధంగా నిర్మాణం చేయాలని తెలిపారు. విద్యుత్ వినియోగం సమర్థవంతంగా ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని, ప్రతి గదికి కిటికీలు ఉండాలని సూచించారు. అలాగే నిర్మాణంలో ఉన్న తాసిల్దార్, ఆర్డీవో, కార్యాలయ సముదాయాలను పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఎంపీడీవో కార్యాలయంలోని పాత భవనాన్ని ఐటి శాఖకు కేటాయించి పునరుద్ధరణ పనులు చేపట్టాలని మంత్రి సూచించారు. మంథనిలోని అయ్యగారి చెరువును సందర్శించి సుందరీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, రహదారి క్లియర్ చేసే చర్యలు తీసుకోవాలని నీటిపారుదల అధికారులను ఆదేశించార టాస్క్ కార్యాలయాన్ని సందర్శించి చిన్న మార్పులు చేయాలని సూచించారు. ఈ పర్యటనలో ఆర్డీవో సురేష్, ఎమ్మార్వో ఆరిఫ్ ఉద్దీన్ , మున్సిపల్ కమిషనర్ మనోహర్,





అధికారులు, మున్సిపల్ చైర్మన్ వి. శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి,తదితరులు మంత్రితో పాటు పాల్గొన్నారు.

# బీటలువారిన ఒపెక్!

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఒకటి తలిస్తే జరిగేది ఎప్పుడూ మరోటి. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై క్షిపణుల వర్షం కురిపిస్తే అది నాలుగురోజుల్లో పాదాక్రాంతమవుతుందని అంచనావేసుకుని ప్రారంభించిన యుద్ధం కాస్తా వికటించి ఆయన ఆ ఊబిలో కూరుకుపోయారు. దాన్నుంచి ఎలా బయటపడాలో తెలియని తరుణంలో పశ్చిమాసియాలో ఆయన ఉద్దేశించని పరిణామం సంభవించింది. మే 1 నుంచి పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ (ఒపెక్)నుంచి తప్పుకోవాలని నిర్ణయించినట్టు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రకటించింది. దాన్నుంచి మాత్రమే కాదు... 2016లో ఏర్పడిన 'ఒపెక్ ప్లస్'నుంచి కూడా వైదొలగనున్నట్టు తెలిపింది. ఒపెక్‌లో సభ్యత్వం తీసుకోని రష్యావంటి ఇతర చమురు ఉత్పత్తి దేశాలతో ఈ గ్రూప్ ఏర్పడింది. ఒపెక్ ప్రపంచ చమురు ఉత్పత్తుల పరిమాణాన్నీ, ఎగుమతుల్నీ, వాటి ధరల్నీ నిర్దేశిస్తున్న కీలక సంస్థ. ప్రపంచ ఆర్థికవ్యవస్థ తీరుతెన్నులు దానిపైనే ఆధారపడతాయి. ప్రపంచ పెట్రో ఉత్పత్తుల్లో ఒపెక్ వాటా మూడోవంతుకన్నా ఎక్కువ. ఒపెక్ నుంచి తప్పుకోవాలన్న యూఏఈ ఆలోచన చాలా పాతది. కానీ ఎప్పటికప్పుడు వాయిదా వేసుకుంటూ వచ్చింది. కానీ ఇరాన్ యుద్ధంతో అది తుది నిర్ణయానికొచ్చింది. ఒపెక్ సంస్థ ఆవిర్భావానికీ, విస్తరణకూ పాశ్చాత్య బహుళజాతి సంస్థల నిర్వాకం కారణం. చమురు దేశాలు ఎంత ఉత్పత్తి చేయాలో, ఏ ధర నిర్ణయించాలో అవి నిర్దేశించేవి. వాటి చెప్పుచేతల్లో ఉండటం ఇక సాధ్యంకాదన్న నిర్ణయానికొచ్చిన చమురు దేశాలు 1960 సెప్టెంబర్‌లో బాగ్దాద్‌లో సమావేశమై ఒపెక్ ఏర్పాటుకు తీర్మానించాయి. ఇరాన్, కువైట్, ఇరాక్, సౌదీ అరేబియా, వెనెజులా దేశాలు ఇందులో భాగస్వాములు. 1967లో యూఏఈ చేరింది. 1973లో అరబ్--ఇజ్రాయెల్ యుద్ధంలో ఇజ్రాయెల్‌ను వెనకేసుకొస్తున్న అమెరికా, నెదర్లాం డ్స్, దక్షిణాఫ్రికా, పోర్చుగల్ తదితర దేశాల వైఖరిపై ఆగ్రహిం చిన ఒపెక్... చమురు ఉత్పత్తిని గణనీయంగా తగ్గిస్తూ, ఆ దేశాలకు ఎగుమతుల్ని నిషేధించింది. దాంతో పెను సంక్షోభం ఏర్పడింది. అనంతరకాలంలో ఈ దేశాలన్నీ అమెరికాకు సాగిలబడ్డాయి. అది వేరే కథ! ఒపెక్‌లో రాజుకుంటున్న అసంతృప్తికి సౌదీ పెద్దన్న పాత్ర పోషిస్తుండటం ఒక కారణం.



ఏ దేశం ఎంత ఉత్పత్తి చేయాలో అదే నిర్ణయించటంవల్ల తమకు అన్యాయం జరుగుతున్నదని సభ్యదేశాల్లో ఎప్పటినుంచో అసంతృప్తి ఉంది. అందుకే 2019లో ఖతార్, ఆ మరుసటి ఏడాది ఈక్వెడార్, 2024లో అంగోలా సంస్థనుంచి వైదొలగాయి. ఆ వరసలో యూఏఈ నాలుగో దేశం. అంతర్జాతీయ చమురు ధరల్ని బట్టి ఉత్పత్తిని నియంత్రించుకుంటూ, అది కోరుకున్న ధరలో ఉండేలా చూసుకోవటం ఒపెక్ అలవాటు. తన తొలి ఏలుబడిలో ఒపెక్ దేశాలపై ట్రంప్ తీవ్రంగా విరుచుకుపడిన సందర్భాలున్నాయి. చమురు ధరలు పెంచుతూ ప్రపంచ ఆర్థికవ్యవస్థను అస్తవ్యస్థం చేస్తున్నాయన్నది ఆయన ఆరోపణ. అయితే 2020లో కోవిడ్ సమయంలో పాతాళానికి పడిపోయిన చమురు ధరలతో దివాలా స్థితికి చేరిన అమెరికన్ సంస్థల్ని కాపాడుకునేందుకు ఉత్పత్తిని తగ్గించమని ఒపెక్‌ను వేడుకున్నది కూడా ఆయనే. సౌదీ తీరుపై యూఏఈ ఆగ్రహంతో ఉండటానికి కారణం ఉంది. అది ప్రస్తుతం రోజుకు 35 లక్షల బ్యారెళ్ల చమురు ఉత్పత్తి చేస్తోంది. తనకున్న సామర్థ్యంతో అంతకన్నా ఎక్కువ చేయగలిగినా, సౌదీ అరేబియా నిర్దేశిస్తున్న కోటా ఆటంకంగా ఉంది. వచ్చే ఏడాదికల్లా దాన్ని 50 లక్షల బ్యారెళ్లకు పెంచాలంటే తప్పుకోవటమే ఉత్తమమని అది భావిస్తోంది. ఈలోగా ఇరాన్ యుద్ధం దాని సమస్యల్ని పెంచింది. గల్ఫ్ దేశాల్లో ఇరాన్ దాడుల్లో ఆ దేశమే అధికంగా నష్టపోయింది. కనుకనే ఈ బాదరబందీని వదుల్చుకోవాలని నిర్ణయించుకుంది. పర్యవసానంగా వెనువెంటనే అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధర మూడు శాతం పెరిగిన మాట వాస్తవమే అయినా, దీర్ఘకాలంలోగానీ దాని అసలు ప్రభావం కనబడదు. యూఏఈ మిత్రదేశంగా భారత్‌కు ఈ పరిణామం లాభదాయకమే. కానీ ఒపెక్ ఎలాంటి ఆంక్షలు పెడుతుందో చూడాలి. మొత్తానికి ఇన్నాళ్లూ కలిసికట్టుగా ఉన్నట్టు కనబడిన గల్ఫ్, ఒపెక్ బీటలువారుతున్నాయి. ఈ పరిణామం పశ్చిమాసియాలో అమెరికా పలుకుబడిని తగ్గిస్తుంది. ఇరాన్ పాదాక్రాంతం మాటేమో గానీ... అమెరికాకు ముమ్మందు ఇది సమస్యాత్మకం.

# మౌనంగా ఓటర్లు

**కోల్ కత్తా :** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల చివరి దశ పోలింగ్ ముగిసిన అనంతరం పలు సంస్థలు ఎగ్జిట్ పోల్ అంచనాలను విడుదల చేశాయి. ఈ పోల్స్ ఎన్నికల ఫలితంపై భిన్నాభిప్రాయాలను వెల్లడించాయి. కొన్ని సర్వేలు పశ్చిమ్ బెంగాల్‌లో బీజేపీ విజయం సాధిస్తుందని అంచనా వేయగా.. మరికొన్ని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధికారాన్ని నిలబెట్టుకుంటుందని జోస్యం చెప్పారు. అయితే, ప్రముఖ సంస్థ మాత్రం ఇప్పటివరకు తన అంచనాలను వెల్లడించలేదు. తమకు తగినంత ప్రాతినిధ్య నమూనా లభించకపోవడంతో పశ్చిమ బెంగాల్‌కు సంబంధించిన ఎగ్జిట్ పోల్ డేటాను విడుదల చేయబోమని యాక్సిస్ మై ఇండియా ప్రకటించింది. ఎన్‌డీటీవీకి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో యాక్సిస్ మై ఇండియా సంస్థ వ్యవస్థాపకుడు ప్రదీప్ గుప్తా మాట్లాడుతూ.. తమ సర్వేకు ఓటర్లు స్పందించడం లేదని చెప్పారు. " యాక్సిస్ మై



ఇండియా అనుసరించే పద్ధతి ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడటం. మొదటి దశ తర్వాత మేము వారితో మాట్లాడటానికి ప్రయత్నించగా సుమారు 60-70 శాతం మంది మౌనంగా ఉన్నారు.. వారు అవును, కాదు అని చెప్పడానికి కూడా సిద్ధంగా లేరు" అని గుప్తా తెలిపారు."ఎన్నికల నేపథ్యంలో ఎవరూ ఎవరితోనూ మాట్లాడటానికి సిద్ధంగా లేరు. కాబట్టి, మా నమూనా ప్రాతినిధ్యం వహించనంత కాలం 20-30 శాతం నమూనా ఆధారంగా ఏ సంఖ్యనైనా అంచనా వేయడం సరైనదని మేము భావించడం లేదు. దాని కోసం, మేము గురువారం మరోసారి ప్రయత్నిస్తాం.. బహుశా ఇప్పుడు ఎన్నికలు జరిగాయి కాబట్టి ప్రజలు మరింత ప్రశాంతంగా ఉంటారు" అని ఆయన అన్నారు. గురువారం కూడా బెంగాల్ ఎగ్జిట్ పోల్స్‌ను తాము విడుదల చేయడం లేదని గుప్తా ఉద్ఘాటించారు'నాకు ఎలాంటి అభిప్రాయం లేదు.. ఎందుకంటే ఎవరూ మాట్లాడనప్పుడు నా పరిమితులు తొలగిపోతాయి' అని గుప్తా అన్నారు. 'ఉత్తమంగా ప్రయత్నించడం నా అలవాటు. మేము ఇన్ని రోజులుగా తీవ్రంగా ప్రయత్నించి, చెమటోడ్చాం...

# సంపాదకీయం

## పెట్రోలియం ఉత్పత్తులపై

# రేషనింగ్

నెల క్రితం అంతర్జాతీయంగా తలెత్తిన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, యుద్ధ మేఘాల నేపథ్యంలో భారత ఇంధన భద్రతపై నీలి నీడలు కమ్ముకున్నాయి. యుద్ధం ప్రారంభమైన సమయంలో భారత్ వద్ద సుమారు 66 రోజుల వినియోగానికి సరిపడ చమురు నిల్వలు ఉన్నాయని ప్రభుత్వం ప్రకటించింది. అయితే, గత నెల రోజులుగా అంతర్జాతీయ సరఫరా వ్యవస్థ దెబ్బతినడం, ప్రధాన సముద్ర మార్గాల్లో రవాణాకు ఆటంకాలు కలగడం వల్ల దిగుమతుల్లో కొంత జాప్యం చోటుచేసుకుంది. ఫలితంగా సరఫరాకు అంతరాయాలు ఏర్పడుతున్నాయి.భారత్ తన చమురు అవసరాలలో దాదాపు 85 శాతం దిగుమతుల పైనే ఆధారపడుతోంది. యుద్ధానికి ముందు రోజుకు సగటున 4.5 నుంచి 5 మిలియన్ బారెళ్ల ముడి చమురును మనం దిగుమతి చేసుకునేవాళ్లం. కానీ, ప్రస్తుత సరఫరా ఆటంకాల వల్ల ఈ దిగుమతుల్లో 10 నుంచి 15 శాతం వరకు లోటు కనిపిస్తోంది. రష్యా నుంచి వచ్చే చమురు రవాణా మార్గాల్లో బీమా ,షిప్పింగ్ సమస్యలు తలెత్తడం, గల్ఫ్ దేశాల నుంచి వచ్చే సరఫరాలో జాప్యం జరగడం వల్ల రిఫైనరీలకు అందే ముడి చమురు పరిమాణం తగ్గింది. ఈ లోటును పూడ్చేందుకు ప్రభుత్వం గయానా , బ్రెజిల్ వంటి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నప్పటికీ, రవాణా ఖర్చులు పెరగడం సవాలుగా మారింది.దేశంలో పెట్రోల్, డీజిల్ కొరత వస్తుందని ఈ కారణంగానే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కేంద్రం ప్రస్తుతం ఎటువంటి తక్షణ కొరత లేదని, ప్రజలు భయాందోళనతో కొనుగోళ్లు చేయవద్దని విజ్ఞప్తి చేస్తోంది. అయితే, రిటైల్ మార్కెట్‌లో డిమాండ్‌కు సరిపడా సరఫరా చేయడంలో కొన్ని చమురు కంపెనీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు క్షేత్రస్థాయి నివేదికలు చెబుతున్నాయి. చమురు ధరలు బారెల్ కు 100 డాలర్ల మార్కును దాటి స్థిరంగా కొనసాగితే, భారత్ వంటి దిగుమతి దేశాలపై ద్రవ్యోల్బణ భారం విపరీతంగా పెరుగుతుంది.పశ్చిమాసియాలో పరిస్థితులు మారకపోతే ఇంధన రేషనింగ్ వంటి కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి రావచ్చు. రాబోయే రెండు వారాల్లో దిగుమతులు మళ్ళీ గాడిలో పడతాయని, కేంద్రం రష్యా , ఇతర దేశాలతో జరుపుతున్న చర్చలు సఫలమైతే పెట్రోల్, డీజిల్ కొరత సమస్య తలెత్తదని కేంద్రం నమ్మకంతో ఉంది. కేంద్ర ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ విభాగం.. పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ కీలక ప్రకటన చేసింది. దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగినట్లుగా వస్తున్న ఊహాగానాల్ని కొట్టిపారేసింది. మినిస్ట్రీ ఆఫ్ పెట్రోలియం అండ్ నాచురల్ గ్యాస్ విభాగం నుంచి ధరల పెంపునకు సంబంధించి ఎలాంటి ప్రకటనా రాలేదని.. నకిలీ ప్రచారం చేస్తున్నారని స్పష్టం చేసింది. ఈ మేరకు ఫేక్ సోషల్ మీడియా పోస్టుల్ని కోట్ చేస్తూ.. సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్‌లో పోస్ట్ చేసింది. 'ఈ ఆర్డర్ నకిలీది. భారత ప్రభుత్వం ఇలాంటి ఉత్తర్వుల్ని అసలు జారీ చేయలేదు.' అని అందులో పేర్కొంది. ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్ లీడర్లు ఈ నకిలీ పోస్ట్ చేసినట్లు తెలుస్తోంది.దేశంలో పెట్రోల్ ధర రూ. 10, డీజిల్ ధర రూ. 12.50 పెరిగినట్లు.. భారత పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ నుంచి సర్క్యులర్ వచ్చినట్లుగా ఉన్న ప్రెస్ నోట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. దీనినే నకిలీది అని కేంద్రం స్పష్టం చేసింది. ఇలాంటి నకిలీ వార్తల్ని, ప్రకటనల్ని నమ్మొద్దని.. ఇలాంటి వార్తల్ని ధ్రువీకరించుకునేందుకు ఎల్లప్పుడూ అధికారిక ప్రభుత్వ వెబ్‌సైట్లు, ఛానెళ్లను చూడాలని స్పష్టం చేసింది. దేశంలో ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగానే ఉన్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 94.77 గా ఉండగా.. డీజిల్ రూ. 87.67 పలుకుతోంది. ముంబైలో పెట్రోల్, డీజిల్ ధరలు వరుసగా రూ. 103.54, రూ. 90.03 వద్ద ఉన్నాయి. ఇక హైదరాబాద్ నగరంలో లీటర్ పెట్రోల్ ధర రూ. 107.46 వద్ద ఉండగా.. డీజిల్ ధర రూ. 95.70 వద్ద ఉంది. దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో చూస్తే.. హైదరాబాద్‌లోనే ధరలు ఎక్కువగా ఉన్నాయి.దేశంలో ఇటీవల 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 29నే బెంగాల్‌లో చివరి దశ పోలింగ్‌తో.. ఎన్నికలు ముగిశాయి. ఈ క్రమంలో.. కొద్ది రోజుల ముందు నుంచే దేశంలో.. ఎన్నికలు ముగియగానే పెట్రోల్, డీజిల్ ధరల్ని కేంద్రం పెంచుతుందని వార్తలు వచ్చాయి. అయితే అలాంటిదేం ఉండదని.. పెట్రోలియం మంత్రిత్వ శాఖ, కేంద్రం కూడా బదులిస్తూ వచ్చాయి.అమెరికా- ఇరాన్- ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో చమురు రవాణాకు కీలకంగా ఉన్న హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. మరోవైపు ఇరాన్ ఓడరేవుల్ని అమెరికా దిగ్బంధించింది. అక్కడ ఉద్రిక్తతల కారణంగా ప్రపంచవ్యాప్తంగా చమురు సంక్షోభం నెలకొంది. భారత్‌లోనూ నిల్వలు తక్కువగా ఉన్నాయి. క్రూడాయిల్ ధరలు పెరుగుతున్నాయి. ఒకవైపు.. కొన్ని పెట్రోల్ బంకులు రద్దీగా కనిపిస్తుంటే.. కొన్ని నో స్టాక్ బోర్డులతో దర్శనమిస్తున్నాయి. దీంతో జనం భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇదే సమయంలో ధరల్ని పెంచుతుందని ఆందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం క్రూడాయిల్ ధర ఏప్రిల్ 30న.. 125 డాలర్ల మార్కును చేరి.. నాలుగేళ్ల గరిష్ఠానికి చేరింది.అటు సరఫరాను పునరుద్ధరించడం, ఇటు ధరలను అదుపులో ఉంచడం ప్రభుత్వానికి కత్తి మీద సాములా మారింది. ప్రస్తుతానికి భయపడాల్సిన పని లేకపోయినా, అంతర్జాతీయ పరిణామాలను బట్టి రాబోయే రోజుల్లో ఇంధన పొదుపు మంత్రం పాటించక తప్పని పరిస్థితి కనిపిస్తోంది.

# ఎన్టీపీసీలో ఘనంగా బుద్ధ జయంతి, మే డే వేడుకలు

**బౌద్ధమే సమాజ రుగ్మతలకు శరణ్యం**
**కార్మిక హక్కులకు అంబేద్కర్ పునాది**
**:ముడిమడుగుల మల్లన్న, డా. మార్షల్ దుర్గం నగేష్**



**అగ్ని ధార న్యూస్,(రామగుండం):**

పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీలోని సమత గ్రంథాలయంలో సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో బుద్ధ జయంతి, ప్రపంచ కార్మిక దినోత్సవం (మే డే) వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు జ్యోతి ప్రజ్వలన చేసి బుద్ధ వందనం సమర్పించగా, అమరవీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడి మడుగుల మల్లన్న, సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్షల్ దుర్గం నగేష్ మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న అసమానతలు, హింసను తొలగించేందుకు బుద్ధుని మార్గమే శరణ్యమని పేర్కొన్నారు. శాంతియుత సమాజ నిర్మాణానికి పంచశీల సూత్రాలు, అష్టాంగ మార్గం అనుసరణ అవసరమని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశించిన కుల రహిత సమసమాజ స్థాపన బౌద్ధ మార్గంతోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.కార్మిక హక్కుల అంశంపై మాట్లాడుతూ, ఒకప్పుడు కార్మికులు రోజుకు 14 గంటలు పనిచేసే పరిస్థితి ఉండగా, అంబేద్కర్ కృషితో 8 గంటల పనిదినం అమలులోకి వచ్చిందని గుర్తుచేశారు. ఈఎస్ఐ, పీఎఫ్, కరువు భత్యం వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన గొప్ప సంస్కర్త అంబేద్కర్ అని కొనియాడారు. మహిళా కార్మికులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించడంలో ఆయన పాత్ర విశేషమని తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో కాంట్రాక్టు వ్యవస్థ పెరుగుతూ కార్మిక హక్కులు పూర్తిగా అమలుకావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. "సమాన పనికి సమాన వేతనం" అమలులో లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. దేశ అభివృద్ధికి అవసరమైన విద్యుత్, సాగునీటి ప్రాజెక్టుల రూపకల్పనలో అంబేద్కర్ దూరదృష్టిని నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సమతా ఫౌండేషన్ సభ్యులు దుర్గం ప్రమీల, జిమ్మిడి అశోక్, జిమ్మిడి శాంతి కుమార్, గన్న మహేష్, దుర్గం వెంకట నరసయ్య, నాస సునిత, ఈదునూరి మల్లమ్మ, షకీనా, గుండా కమల తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి

**మేడే సందర్భంగా సీఐటీయూ డిమాండ్**




**అగ్ని ధార న్యూస్,(రామగుండం):**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని పలు ప్రాంతాల్లో మేడే జెండాలను శుక్రవారం ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, కళ్యాణ్ నగర్, అడ్డగుంటపల్లి, సూర్యనగర్ ప్రాంతాల్లో కార్మికుల అడ్డాల వద్ద కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను హరించే విధానాలు అమలు చేస్తున్నారని విమర్శించారు. గతంలో కార్మికులు రోజుకు 14 నుంచి 16 గంటలు పనిచేసే పరిస్థితులను ఎదుర్కొని, పోరాటాల ద్వారా ఎనిమిది గంటల పనిదినాన్ని సాధించుకున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ హక్కులను తిరిగి హరించేలా 12 గంటల పనిదినం ప్రవేశపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ వైపు మళ్లించడం వల్ల శాశ్వత ఉద్యోగాలు తగ్గిపోతాయని, ఉద్యోగ భద్రత దెబ్బతింటుందని పేర్కొన్నారు. లేబర్ కోడ్లు అమలైతే సంఘాల ఏర్పాటు, సమ్మెల హక్కులు కూడా ప్రమాదంలో పడతాయని అన్నారు. కార్మికులు మేడే స్ఫూర్తితో ఐక్యంగా పోరాడి తమ హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రమణ, కిషన్ నాయక్, రవీందర్, సారయ్య, శోభన్, శేఖర్, సునీత, శివకుమార్, ఉపేందర్, సతీష్, గణేష్, అంజయ్య, మల్లేష్, తిరుపతి, పరమేష్, కొమురయ్య, కుమార్, మధు, రవి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రమశక్తి అవార్డు అందుకున్న ఆకునూరి బాల అంకుష్



**మంత్రి డా. వివేక్ చేతుల మీదుగా సత్కారం**

**అగ్ని ధార న్యూస్ ,(హైదరాబాద్):**

కార్మికుల శ్రమను గుర్తిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రదానం చేసే శ్రమశక్తి అవార్డును ఈ ఏడాది సింగరేణి ఉద్యోగి ఆకునూరి బాల అంకుష్ అందుకున్నారు. శుక్రవారం రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో కార్మిక, గనుల శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి అవార్డును అందజేశారు.సింగరేణి ఆర్జి-3లో విధులు నిర్వహిస్తున్న బాల అంకుష్ గత రెండు దశాబ్దాలుగా సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో చురుకుగా సేవలందిస్తున్నారు. అలాగే సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ, దళితులు మరియు అనగారిన వర్గాల హక్కుల కోసం కృషి చేస్తున్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘంలో గత పదేళ్లుగా పెద్దపల్లి జిల్లా సహ కన్వీనర్‌గా కొనసాగుతున్నారు.

కార్మికుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించినందుకు ఆయనకు ఈ అవార్డు లభించింది.బాల అంకుష్‌కు అవార్డు లభించడం పట్ల ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు అందుకున్న బాల అంకుష్‌ను సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి సతీష్ తదితరులు అభినందించారు.

# మేడే సందర్భంగా ఐఎఫ్‌టీయూ జెండాల ఆవిష్కరణ




**లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్**

**అగ్ని ధార న్యూస్,(రామగుండం):**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఐఎఫ్‌టీయూ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం మేడే జెండాలను ఆవిష్కరించారు. ఐఎఫ్‌టీయూ కార్యాలయం వద్ద రాష్ట్ర అధ్యక్షుడు ఐ. కృష్ణ జెండా ఎగురవేయగా, బొగ్గు గనుల వివిధ ఇంక్లైన్‌లు, కాలనీలు, బస్తీలలో మొత్తం 16 చోట్ల జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐ. కృష్ణ మాట్లాడుతూ 1886లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనిదినం కోసం జరిగిన హే మార్కెట్ ఉద్యమం కార్మికుల పోరాటాలకు దారితీసిందని గుర్తుచేశారు. ఆ పోరాటాల్లో కార్మిక నాయకులు చేసిన త్యాగాల ఫలితంగానే ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పనిదినం అమలులోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న పని భారం, పని గంటల పెంపు, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను దెబ్బతీసే విధంగా నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. కార్మికులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టాలను అమలు చేయాలని, కనీస వేతనం రూ.30 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి పాత కార్మిక చట్టాలను కొనసాగించాలని కోరారు. మేడే అమరవీరుల పోరాట స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలను మరింత తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నరేష్, యు. ప్రభాకర్, ప్రేమ్ కుమార్, కంపెల్లి మల్లేశం, విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, కోట లక్ష్మి, శివరాత్రి కొమరయ్య, ఇనుముల బానయ్య, సమ్మయ్య, దుర్గ, మధుర, డి. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వికాస్ కుమార్ యాదవ్‌కు శ్రమశక్తి అవార్డు



**కార్మిక హక్కుల పరిరక్షణలో సేవలకు గుర్తింపు**

**అగ్ని ధార న్యూస్ ,(హైదరాబాద్):**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రదానం చేసే శ్రమశక్తి అవార్డు ఈ ఏడాది ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్‌కు లభించింది. కార్మికుల హక్కుల పరిరక్షణలో ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేశారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డా. బి. జనక్ ప్రసాద్ సంయుక్తంగా అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా వికాస్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఈ అవార్డు తన వ్యక్తిగత గౌరవం మాత్రమే కాకుండా సింగరేణి కార్మికులందరికీ దక్కిన గుర్తింపని తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానని, వారి హక్కుల సాధనకు కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. అలాగే ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు డా. జి. సంజీవ రెడ్డి, కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డా. బి. జనక్ ప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు కార్మిక నాయకులు, ప్రభుత్వ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు. కార్మిక రంగంలో సేవలందిస్తున్న నాయకులకు ఈ అవార్డు ప్రోత్సాహకరంగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

# నూతన దంపతులకు ఆశీస్సులు



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):**

33వ డివిజన్ పరిధిలోని ఏఆర్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన వివాహ వేడుకలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ 33వ డివిజన్ అధ్యక్షుడు ఈదునూరి మల్లేష్ మాట్లాడుతూ, దంపతులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూల అవినాష్, సింగం కిరణ్, కంపెల్లి శేఖర్, సయ్యద్ సామ్దాని పాషా తదితరులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులను అభినందించారు.

# రవీంద్రభారతిలో మేడే వేడుకలు



**కార్మిక సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం**

**అగ్నిధార న్యూస్ ,(హైదరాబాద్):**

ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం కార్మిక సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించి వారిని ప్రభుత్వంలో విలీనం చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. గిగ్ వర్కర్ల బిల్లును ఆమోదించడం శ్రామిక వర్గానికి మేలు చేసే ముందడుగని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికుల కనీస వేతనాలపై ఇప్పటికే ప్రభుత్వానికి నివేదిక సమర్పించినట్లు తెలిపారు. ఆ నివేదికను అమలు చేస్తే సుమారు కోటి ఇరవై లక్షల మంది కార్మికులకు లాభం చేకూరుతుందని అన్నారు. ఈ సందర్భంగా శ్రామిక రంగంలో విశేష సేవలు అందించిన కార్మిక నాయకులకు "శ్రమశక్తి అవార్డు"లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కార్మిక శాఖ అధికారులు హరిచందన, పమేలా సత్పతి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో కార్మిక నాయకులు హాజరయ్యారు.

# బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ ఆర్థిక సహాయం



**అగ్ని ధార న్యూస్,(రామగుండం):**

స్థానిక సంజయ్ నగర్‌కు చెందిన కండె రామస్వామి ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ రెండు రోజుల క్రితం మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై స్పందించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వ్యాల్ల హరీష్ రెడ్డి, పార్టీ నాయకులను శుక్రవారం మృతుడి నివాసానికి పంపించారు.ఈ సందర్భంగా రామస్వామి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబ సభ్యులను పార్టీ నాయకులు పరామర్శించి ఓదార్చారు.నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైనప్పుడు సహాయం అందిస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని పార్టీ నాయకులు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమవంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి శంకర్, పార్టీ నాయకులు జాహిద్ పాషా, కోదండ రామాలయం ఆటో యూనియన్ అధ్యక్షుడు బొట్ల శ్రీనివాస్, రామగుండం కార్పొరేషన్ ఆటో యూనియన్ మాజీ అధ్యక్షుడు ఈర్ల ఐలయ్య, పల్లె సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో ఆటో జేఏసీ జెండా ఆవిష్కరణ

**మే డే స్ఫూర్తితో హక్కుల సాధనకు పోరాటం అవసరం**

**అగ్ని ధార న్యూస్ ,(బెల్లంపల్లి):**



అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో ఆటో జేఏసీ జెండాను శుక్రవారం ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా మేడే సందర్భంగా ఆటో జేఏసీ జెండా ఎగరవేయడం సంతోషకరమని రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ తెలిపారు. మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు అట్ట రాంకుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంద రవికుమార్ మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో ఆటో కార్మికులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఆటో కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు, రూ.12 వేల ఆర్థిక సహాయం వంటి డిమాండ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాయిని రాజం, మొహమ్మద్ నజీమ్, దూడం రాజు, అబ్దుల్ వాహబ్, నాగరవేణి మహేష్, ఎండి రహీం, పందిర్ల అంజన్న, ఉప్పరి నారాయణ, అరకం సంతోష్, అరకం తిరుపతి, బియ్యాల బానేష్, హరీష్ గౌడ్, ఎండి ఫక్రుద్దీన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లావ్యాప్తంగా మేడే వేడుకలు

**కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలి**
**జూపాక శ్రీనివాస్**

అగ్ని ధార న్యూస్,(రామగుండం):

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు) మాస్ లైన్ ప్రజా పంథా, ట్రేడ్ యూనియన్ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం మేడే వేడుకలు నిర్వహించారు.గోదావరిఖని, ఎన్‌టీపీసీ, రామగుండం, పెద్దంపేట, అంతర్గాం, ఎగ్లాస్పూర్, బ్రాహ్మణపల్లి, గోలివాడ తదితర ప్రాంతాల్లో మేడే జెండాలను ఆవిష్కరించారు.ఎన్‌టీపీసీ ప్రాంతంలో జరిగిన సభకు ట్రేడ్ యూనియన్ సమన్వయ కమిటీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు తోకల రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ మేడే శ్రామిక వర్గ పోరాటాల ప్రతీక అని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల కోసం జరిగిన చారిత్రక పోరాటాల ఫలితంగానే ఎనిమిది గంటల పని విధానం అమలులోకి వచ్చిందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పని భారం



పెంపు, శ్రమ దోపిడీ పెరుగుతున్న నేపథ్యంలో కార్మిక వర్గం మరింత ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త కార్మిక చట్టాలు కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నాయని విమర్శించారు. వేతనాల కోతలు, ఉద్యోగ భద్రత లోపం, సామాజిక భద్రత లేకపోవడం వంటి సమస్యలు కార్మికులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు.మేడే స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలను బలోపేతం చేసి, హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.సభ అనంతరం కార్మికులు ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈసంపల్లి రాజేందర్, గుమ్మడి వెంకన్న, ముడిమడుగుల మల్లన్న, శనిగల శ్రీనివాస్, గొల్లపల్లి చంద్రయ్య, మార్త రాములు, ఆడెపు శంకర్, గూడూరి వైకుంఠం, ఇనుగాల రాజేశ్వర్, చిలుక రాజు, కలవల రాయమల్లు, తీగుట్ల రాములు, కోడిపుంజుల లక్ష్మి తదితరులతో పాటు సుమారు 100 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆశీస్సులు ప్రతి ఒక్కరి పై ఉండాలి

## 5 లక్షల రూపాయలతో ఆలయ అభివృద్ధికి కృషి
## పునఃప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని ముర్తుజపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయ పునఃప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని, స్థానికులతో కలిసి స్వామివారి దర్శనం తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీ మేరకు దేవాలయ అభివృద్ధికి5,00,000 ఐదు లక్షల రూపాయలు వ్యయంతో దేవాలయానికి అవసరమైన పెయింటింగ్ పనులను పూర్తిచేయించి అందజేశారు.

ఈ సహకారానికి సంతోషం వ్యక్తం చేసిన గ్రామస్థులు సుంకిరెడ్డి ని ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు, స్వామివారి ఆశీస్సులతో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ,గ్రామీణ దేవాలయాల అభివృద్ధి ద్వారా భక్తి, ఐక్యత మరింత బలపడుతుందని, ఇలాంటి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తన వంతు సహకారం కొనసాగుతుందని తెలిపారు, శ్రీ హనుమాన్ ఆశీస్సులతో ప్రజలందరూసుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కర్నాటి శ్రీధర్ రెడ్డి,కొండల్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,చంద్ర రెడ్డి,వెంకట్ రెడ్డి,ఆనంద్ రెడ్డి,దిలీప్ రెడ్డి,వీర రెడ్డి,నాగార్జున రెడ్డి, ఇంద్రా రెడ్డి, రాంరెడ్డి,సూదిని కొండల్ రెడ్డి లతో పాటు ఆలయ కమిటీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ తుల్జా భవాని మాత అమ్మ వారి ఆశీర్వాదం ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి

**విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలం, ఖానాపూర్ గ్రామ పంచాయతీ, కర్మాస్ తండాలో శ్రీ తుల్జా భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలో పాల్గొని, అమ్మవారి దర్శనం చేసుకొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది,ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు ఆలయ అభివృద్ధికి 2,60,000 రెండు లక్షల అరవై వేల రూపాయలు వ్యయంతో ఆలయానికి అవసరమైన పెయింటింగ్ మరియు గ్రిల్ వర్క్ పనులను పూర్తి చేయించి ఇచ్చిన సందర్భంగా తండా ప్రజలు సుంకిరెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ,ఘనంగా సత్కరించి, అమ్మవారి దీవెనలతో గొప్ప స్థానాలకు చేసుకోవాలని కోరుకుంటున్నామని తెలియజేశారు,

సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ దేవాలయాల అభివృద్ధి ద్వారా భక్తి,ఐక్యత మరింత బలపడుతుందని,ఆ ఇలాంటి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తన వంతు సహకారం ఉంటుందని,అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆనందంగా,సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో,సర్పంచ్ అనిత శ్రీనివాస్, తలకొండ పల్లి మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు బొజ్జ వెంకట్రాం రెడ్డి,శంకర్ నాయక్,ఉప సర్పంచ్ గోపాల్ నాయక్,మాజీ ఉప సర్పంచ్ రవి నాయక్,వార్డు సభ్యులు,ఆలయ కమిటీ సభ్యులు నార్య,సంతోష్, దేవేందర్, పంతు,రాజేందర్, లతో పాటు తదితరులు పాల్గొన్నారు.





# పలు శుభకార్యాలలో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి నియోజకవర్గశీ లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గ పలు శుభకార్యాలలో పాల్గొన్నారు, వెల్దండ మండలం చౌదర్పల్లి గ్రామానికి చెందిన ఎగిరిశెట్టి నరసింహ కుమార్తె వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు,అనంతరం ఆమనగల్‌లో దిశ రిపోర్టర్ నరేష్ గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు,తదుపరి వెల్దండ మండలం నాగారావుపల్లి తండాలో మాజీ ఉపసర్పంచ్ భీముడు నాయక్ కుమారుడి రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు, ఈ కార్యక్రమాలలోస్థానిక నాయకులు నాగులు నాయక్,చందు నాయక్, వస్యా నాయక్,శ్రీను నాయక్,గంగి రాము,రాజు లతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు చంద్ర శేఖర్,కొండల్, నరెందర్ గౌడ్,శ్రీపతి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.. ఇందిరమ్మ నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ద్యాప నిఖిల్ రెడ్డి



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

ఊర్కొండ మండలంలోని బొమ్మ రాసి పల్లి గ్రామంలో జీవన చారికి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు పూర్తి కావడంతో గృహప్రవేశంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువతో సన్మానించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ద్యాప నిఖిల్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇల్లు లేని నిరుపేదలకు అండగా ఉంటుంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ వర్కింగ్ మాజీ అధ్యక్షులు ద్యాప నిఖిల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అయూబ్ పాషా మరియు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ శుభకార్యాలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన గోలి శ్రీనివాస్ రెడ్డి



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

హైదరాబాదు లోని పెద్ద గోల్కొండ మంత్ర కన్వెన్షన్‌లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులకు ఆశీర్వాదం తెలిపిన గోలి శ్రీనివాస్ రెడ్డి అనంతరంఅమనగల్ మండలం దిశ రిపోర్టర్ నరేష్ గృహప్రవేశం మరియు పట్టు పంచ మహోత్సవంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వాదించడం జరిగింది.అనంతరం వెల్దండ మండలం మాజీ జడ్పీటీసీ జంగయ్య కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులకు ఆశీర్వాదించిన గోలి శ్రీనివాస్ రెడ్డి

దేవునిపడకల్ చేర్కూర్ గ్రామం తిరుపతమ్మ బాలయ్య కుమారుని వివాహంలో పాల్గొనడం జరిగింది.అనంతరం మెదక్ పల్లి మాజీ ఉపసర్పంచ్ కుమారుని వివాహంలో పాల్గొని వధూవరులకు ఆశీర్వాదించిన గోలి శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమంలో వెల్దండ మండల బీ ఆర్ ఎస్ పార్టీ పార్టీ అధ్యక్షులుమాజీ ఎంపీపీ పుట్ట రామిరెడ్డివెల్దండ మాజీ ఉపసర్పంచ్ నిరంజన్ చేర్కూర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాసులుమాజీ వైస్ ఎంపీపీ: అనిల్ కుమార్,సీనియర్ నాయకులు జోగాయ, శ్రీనివాస్ రెడ్డి అధికార ప్రతినిధి: గూడూరు శ్రీనివాస్ రెడ్డ మజిబ్ఎంపీటీసీలు భీమయ్య, రమణ రెడ్డి, ఖలీల్ కౌన్సిలర్లు రమేష్, శ్రీను, నిరంజన్, నగేష్, మైసయ్య, అలీ,మహేష్, సైదులు, సతీష్, ఖలీం, బర్కం గణేష్, చిక్కి, సందీప్ ప్రజా ప్రతినిధులు, కుటుంబ సభ్యులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## వివిధ శుభకార్యాలలో పాల్గొన్న బీ ఆర్ ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి, ఉప్పల వెంకటేష్

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



కల్వకుర్తి నియోజక వర్గంలో నీ పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఆరోగ్యశాఖ మంత్రి చర్లకోలా లక్ష్మరెడ్డి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చెర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చెర్మన్ తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ ఈ సందర్భంగా పలు వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్, మాజీ జడ్పీటీసీ పద్మ నర్సింహా, ఉమ్మడి మహబూబ్ నగర్ డి సి సి చెర్మన్ గంప వెంకటేష్ గుప్తా ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్, మాజీ సర్పంచ్ జ్యోత్తయ్య మాజీ వార్డు సభ్యులు పద్మ విఠల్ కటికల పాండు యాదవ్, బుచ్చి బాబు, సంఘాన మోని జంగయ్య,దుగ్గాపురం రవి,

# శ్రామికుల కష్టాన్ని కార్పొరేట్ సంస్థలకు దోచి పెడుతున్న కేంద్ర ప్రభుత్వం

**సిఐటియు రాష్ట్ర సహాయ కార్యదర్శి కూరపాటి రమేష్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి పట్టణంలో 140 వ, మేడే ఉత్సవాలను సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు అనుబంధ సంఘాలు ఘనంగా జరిపారు.ముందుగా టిఎస్ యుటిఎఫ్ భవనం ముందు యుటిఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో జెండాస్కరణ చేశారు. సిపిఎం కార్యాలయం ముందు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఏపీ. మల్లయ్య జండా ఆవిష్కరణ చేశారు, ఎల్ ఐ సి-- ఐ సి ఈ యు కల్వకుర్తి బ్రాంచ్ అధ్యక్షులు పాష ఎల్ఐసి కార్యాలయం ముందు జెండా ఎగరవేశారు. సివిల్ సప్లై గోదాం హమాలీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బాలయ్య సివిల్ సప్లై గోదాం ముందు జెండా ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయం ముందు ఆ యూనియన్ కల్వకుర్తి కమిటీ అధ్యక్షులు శ్రీశైలం అనంతరం పాలమూరు చౌరస్తాలో సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కళాకారులు పాటలు పాడి ప్రజలను ఆకర్షించారు. పాలమూరు చౌరస్తాలో సిఐటియు జెండాను సిఐటీయు యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు ఎగురవేశారు. ఆర్టీసీ డిపో ముందు ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే కార్యక్రమం సందర్భంగా ఎస్డబ్ల్యూఎఫ్ జిల్లా నాయకులు రామచంద్రయ్య జండా ఎగరవేశారు. పత్రగ్రామ పంచాయతీ కార్యాలయం ముందు మున్సిపల్ యూనియన్ నాయకులు రమేష్ ఆటో ట్రాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ చౌరస్తాలో యూనియన్ అధ్యక్షులు మహేష్ గౌడ్ మరియు కళ్యాణ్ నగర్ లోని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మే డే సందర్భంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. శ్రీనివాసులు జండా ఎగరవేశారు. అనంతరం కళ్యాణ్ నగర్ లోని భవన నిర్మాణ కార్మిక సంఘం భవనం వద్ద బహిరంగ సభ సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అధ్యక్షతన జరిగినది. కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర సహాయ కార్యదర్శి కూరపాటిరమేష్ హాజరై ప్రసంగించారు. మే డే స్ఫూర్తిని కార్మిక వర్గం లోకి తీసుకెళ్లాల్సినటువంటి బాధ్యత కార్మికుల నాయకులదని అన్నారు. రోజుకి 24 గంటలు ఉంటే 14 ,16 గంటలు పెట్టుబడిదారుల లాభాపేక్ష కోసం కార్మికులను ఎట్టి చాకిరీ చేయించుకొని హింసించే వారని చికాగో నగరంలో జరిగిన మహోత్తర పోరాట ఫలితంగా కార్మికుల బలిదానంతో ఎనిమిది గంటల పని దినాలు అమల్లోకి వచ్చాయని వందల సంవత్సరాల క్రితం కార్మికుల బలిదానంతో సాధించుకున్న అనేక చట్టాలను ఈరోజున్న పాలకవర్గం ఇప్పుడున్న బడా కార్పొరేట్ సంస్థలకు పెట్టుబడిదారులకు వారి మెప్పుకోసం వారి లాభాపేక్ష కోసం మళ్లీ వెనకటి రోజుల్లోకి తీసుకెళ్లే ప్రయత్నంలో భాగంగానే పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను తెచ్చి కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగించటానికి బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తున్నదని అన్నారు. అంతేకాకుండా శ్రామికుల శ్రమతో లాభాలు లో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలైనటువంటి సింగరేణి, ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, ఇండియన్ రైల్వే ,ఇండియన్ ఎయిర్లైన్స్ మొత్తం



కారు చూకగా ఆదని ,అంబానీలకు కారు చౌకగా దోచిపెడుతున్నదని కాంగ్రెస్ ప్రభుత్వం నరేంద్ర మోడీ తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రాష్ట్రంలో అమలు చేయబోమని తీర్మానం చేసి రాష్ట్రంలో అమలు చేయకుండా ఆపాలని సిఐటియు కాంగ్రెస్ ను డిమాండ్ చేసిందని అయినా ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని పైగా 282 జీవోను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది ఆ జీవో లో కార్మికులు ఎన్నిగంటలు పని చేస్తే అన్ని గంటలు పని చేయించుకోవచ్చు అని ఉన్నదని ఇది సరైనది కాదని అన్నారు. కార్మికుల కష్టార్జితంతోనే దేశంలో సంపద సమకూరుతుందని ఆ సంపదను ప్రజల సంక్షేమం కోసం పంపిణీ చేయాల్సినటువంటి బాధ్యత పాలక ప్రభుత్వాలకు ఉన్నదని ఉన్న చట్టాలను కాపాడుకోవడానికి కార్మికులు ఎన్ని పోరాటాల కైనా సిద్ధం కావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేస్తూ ప్రజల హక్కుల కోసం ప్రభుత్వాలను నిలదీసే దాంట్లో కమ్యూనిస్టు పార్టీలు ప్రధానంగా సిఐటియు ముందుందని కార్మిక వర్గానికి అంతా మేడే శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాలు ప్రజా సంఘాల నాయకులు రాజు గౌడ్ , యాదయ్య, జెవివి నాయకులు చంద్రశేఖర్, యూటీఎఫ్ నాయకులు చిన్నయ్య బాలోత్సవాల కమిటి జిల్లా కన్వీనర్ చేన్నయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పరశురాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి ,కోడల గణేష్ ,రామకాంత్ రెడ్డి, పెయింటర్స్ అసోసియేషన్ నాయకులు రాజు ,బాలస్వామి ఆర్టీసీ నాయకులు రాధాకృష్ణ, నాగయ్య, పరిపూర్ణం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ క్రీడా శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా..

**నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి.ముఖ్య అతిథులుగా. రాష్ట్ర పశుసంవర్ధక ఒ క్రీడా శాఖా మంత్రి వాకిటి శ్రీహరి తో పాటుస్థానిక ఎమ్మెల్యే లుయెన్నం శ్రీనివాస్ రెడ్డి మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కుష్బు గుప్త జిల్లా కలెక్టర్ మరియు టాస్క్ సీ.ఈ.ఓ నితిన్ కుమార్ రెడ్డి టాస్క్ సీ.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.జాబ్ మేళాలు నిరుద్యోగ యువతకు ఒక పెద్ద వేదికగా మారుతున్నాయని, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన అభ్యర్థులకు ఇది అరుదైన అవకాశం అని పేర్కొన్నారు, నైపుణ్యాభివృద్ధి, సరైన దిశలో మార్గదర్శనం ఉంటే ప్రతి యువకుడూ మంచి స్థాయికి చేరుకోవచ్చని అన్నారు,

ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు తోడు ప్రైవేట్ రంగ సంస్థలు కూడా ముందుకు వచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించడం అభినందనీయం అని తెలిపారు, యువత తమ ప్రతిభను మెరుగుపరుచుకొని అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే, ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధి రంగాలపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు, ఈ జాబ్ మేళా కార్యక్రమానికి మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల నుంచి వేలాది మంది నిరుద్యోగ యువత హాజరవ్వగా ,ఈ జాబ్ మేళాలో 100 పైగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖ కంపెనీలు, సంస్థలు పాల్గొని అభ్యర్థులతో ఇంటర్వ్యూలు నిర్వహించాయి,ఈ జాబ్ మేళా ద్వారా పెద్ద మొత్తంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కూడా లభించాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.యువతకు నూతన ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఈ జాబ్ మేళా కార్యక్రమం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో విజయవంతంగా ముగిసింది.

ఈ కార్యక్రమంలో.పలువురు ప్రజా ప్రతినిధులు మరియు ప్రభుత్వ అధికారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి చేయూత



**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి మండలలోనీ జీడిపల్లి గ్రామ పంచాయతీ షేక్ సయ్యద్ పేరు పాశు మియా నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వారు నిర్మించుకుంటున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలి పోవడంతో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మ న్ ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా ఇంటి పూర్తి నిర్మాణం కోసం సిమెంట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్పన కృష్ణ వార్డ్ సభ్యులు ఖాజా, మల్లేష్, కృష్ణ రెడ్డి, రాములమ్మ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తి తో అమర వీరుల త్యాగాలను స్మరించుకుందాం

**జెండా ఆవిష్కరించిన సర్పంచ్ రమేష్ గౌడ్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

వెల్దండ మండలంలోని ఆజి లాపూర్ గ్రామంలో ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రజలతో కలిసి జెండా ఆవిష్కరించిన సర్పంచ్ రమేష్ గౌడ్ అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ శ్రామిక జన ప్రజానికానికి 140 వ ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నేడు కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల వల్ల అనేక కార్మిక వర్గానికి అన్యాయం చేస్తున్నారని,మండిపడ్డారు.ఈ మేడే స్ఫూర్తి తో అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో , అన్ని వర్గాల కార్మిక నాయకులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# తుల్జా భవాని అమ్మవారి అనుగ్రహం గిరిజన ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి



**విగ్రహా ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి సంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామం కర్కాస్ తండా లో తుల్జా భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనలో బంజారాల సాంప్రదాయ నృత్యం ఆటపాటలతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి కాంగ్రెస్ పార్టీ టాస్క్ సి ఓ ఓ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికిన కర్కస్ తండా గిరిజనులు అనంతరం తుల్జా భవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,టాస్క్ సి ఓ ఓ సుంకి రెడ్డి రాఘవేశీదర్ రెడ్డి ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ,తుల్జా భావని అమ్మ వారి ఆశీర్వాదం ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో,పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ తలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సరిత గణేష్ గుప్తా మాజీ సర్పంచ్ వెంకట్రాంరెడ్డి సర్పంచ్ అనిత శ్రీనివాస్ ఉపసర్పంచ్ గోపాల్ నాయక్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ రాజేందర్ నాయక్ శంకర్ నాయక్ ఆవంచ నర్సింహారెడ్డి మీసేవ మల్లేష్ పుట్ట పండు గ్రామ నాయకులు సంతోష్ రవి దేవేందర్ బాలకోటి అజయ్ మరియు తదితరులు పాల్గొన్నారు

# తలకొండ పల్లి లో ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు




**శ్రమకు గౌరవం..హక్కుల పరిరక్షణకు కృషి**

**సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండల కేంద్రంలో జాతీయ అంతర్జాతీయ కర్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కార్మిక నేతలు వీధుల గుండా ర్యాలీలు తీశారు నినాదాలు చేస్తే ముందుకు సాగారు వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి కార్మికులే మూలస్తంభమని, వారి కష్టశ్రమ వల్లే సమాజం ముందుకు సాగుతోందని తెలిపారు,కార్మికుల సంక్షేమం, వారి అభివృద్ధి గురించి ఎప్పటికప్పుడు ఆలోచించేది గత ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్ని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్, ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్, మాజీ సర్పంచ్ లలిత జ్యోత్తయ్య మండల నాయకులు, స్థానిక నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, మహిళా మూర్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో మండల కేంద్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా



**పనులను ప్రారంభించిన సర్పంచ్ శేఖర్ ఉప సర్పంచ్ కోటీశ్వర్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండల కేంద్రంలోనీ గ్రామ అభివృద్ధి 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి కస్తూరీబా హాస్టల్ నుండి నుకం చంద్రశేఖర్ ఇంటి వరకూ అంతర్గత మురికి కాలువ నిర్మాణం గ్రామ సర్పంచ్ కటికెల శేఖర్ ఆధ్వర్యంలో భూమి పూజా చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, అందరి సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా అని ఆయన అన్నారు.ఇట్టి కార్యక్రమానికి గ్రామ ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్ ,పంచాయతీ కార్యదర్శి జి.సత్యం , జిపిఓ మల్లేష్, మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య ,వార్డ్ సభ్యులు ఇటమోని వెంకటేష్ యాదవ్, మల్లీశ్వరి,జంగయ్య, జ్యోతి, కిషోర్ , అలివేలు, అంజయ్య,లత మల్లేష్ , నర్సింహ్మా ,మాజీ వార్డ్ సభ్యులు దశరథం, మరియు శ్రీనివాస్, జంగయ్య, మనోహార్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదలకు అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సిమెంట్ బస్తాలు అందజేసిన చైర్మన్ ఉప్పల్ వెంకటేష్

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



తలకొండపల్లి మండలం లోని మాదాయపల్లి గ్రామానికి చెందిన తౌటి సుల్తానమ్మ భర్త నిరంజన్ మరియు ముదిగొండ పోచమ్మ భర్త రాములు నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడం తో స్థానిక నాయకుల ద్వారా రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా సిమెంట్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ,కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూళ్ల సుధాకర్ వార్డు మెంబర్ భయ్యా సత్యం, శీలం మాధవులు,మదిగట్లరాజు ,పోలామోని నరేష్, మాదిగట్ల వినయ్ కుమార్, తౌటి రాజేష్, ముదిగొండ శ్రీకాంత్, శ్రీశైలం మొదలగు తదితరులు ఈ,కార్యక్రమంలో పాల్గొన్నారు.

# టి ఆర్ పి లో భారీగా చేరికలు

**టి ఆర్ పి వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న**
**పెద్ద సంఖ్యలో టి ఆర్ పి లో చేరిన మాజీ మావోయిస్టులు**
**మల్లన్న ప్రసంగంతో ఆధిపత్య రాజకీయ పార్టీల్లో ఆందోళన**
**టి ఆర్ పి రాష్ట్ర అధ్యక్షురాలుగా పటేల్ వనజ**
**తెలంగాణ రాజ్యాధికార పార్టీలో సంచలన రాజకీయ పరిణామం**
**అడవి బిడ్డల అండతో రాజ్యాధికారం దిశగా మాజీ మావోయిస్టుల భారీ చేరికలు**





**అగ్నిధారన్యూస్ హైదరాబాద్** తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు తిరిగేలా సరికొత్త సమీకరణాలు ప్రారంభమయ్యాయి. అణిచివేతకు గురైన వర్గాల గొంతుకగా ముందుకు వస్తున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ లోకి మాజీ మావోయిస్టులు భారీగా చేరడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తీన్మార్ మల్లన్న అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో పీపుల్స్ వార్ మాజీ నాయకురాలు పటేల్ వనజక్క ఆధ్వర్యంలో మాజీ మావోయిస్టులు, ఇతర సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో చేరారు. అంతకుముందు గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్దకు చేరుకున్న నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రజాస్వామ్య మార్గంలో తమ పోరాటాన్ని కొనసాగించాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం భారీ ర్యాలీగా బయలుదేరి బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ చేరుకుని సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మావోయిస్టు దళ కమాండర్ పటేల్ వనజక్క అధ్యక్షతన వందలాది మంది అడవి బిడ్డలు, ఉద్యమకారులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం టీఆర్పీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమక్షంలో పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు.

మల్లన్న ప్రసంగం – ఆధిపత్య పార్టీలపై తీవ్ర విమర్శలు

ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు నక్సలైట్లను, వారి సిద్ధాంతాలను వాడుకొని వదిలేశారని తీవ్రంగా విమర్శించారు. గతంలో రాజకీయ పార్టీలు అవసరాల కోసం మాత్రమే ఉద్యమకారులను ఉపయోగించుకున్నాయి కానీ వారికి అసెంబ్లీ వేదిక ఇవ్వలేదని అన్నారు. వనజక్క వంటి నాయకురాలు మన పార్టీలోకి రావడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ఆమె పోరాట జీవితం ప్రజలకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. అడవిలో మీరు సాధించాలనుకున్న లక్ష్యాలను ఇప్పుడు రాజ్యాంగబద్ధంగా సాధిద్దామని పిలుపునిచ్చారు. ఇది వ్యాపార పార్టీల యుగం కాదని ప్రజల పార్టీ రాజ్యాధికారానికి రావాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు.

### టి ఆర్ పి రాజకీయ కీలక నిర్ణయాలు

టీఆర్పీ ఈ సందర్భంగా తన భవిష్యత్ రాజకీయ కార్యాచరణను స్పష్టంగా వెల్లడించింది మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తామని పార్టీతో పాటు అధికారంలో 50 శాతం మహిళా రిజర్వేషన్ అమలు చేస్తామని తెలిపారు. మాజీ మావోయిస్టుల సలహాలు, ఆమోదంతోనే పార్టీ మేనిఫెస్టోకు తుది రూపం ఇస్తామని తెలిపారు. ప్రజలను చైతన్యం చేయడం కోసం జూన్ రెండు నుండి రాష్ట్రవ్యాప్త పాదయాత్ర ప్రారంభిస్తామని, భువనగిరిలో వేలాది మంది మాజీ నక్సలైట్లతో మహా గర్జన సభ నిర్వహిస్తామని మల్లన్న తెలిపారు.

### మాజీ మావోయిస్టుల భావోద్వేగ వ్యాఖ్యలు

పార్టీలో చేరిన మాజీ మావోయిస్టు నాయకులు పటేల్ వనజక్క మాట్లాడుతూ ఏండ్ల తరబడి మేము అడవుల్లో జీవిస్తూ, పీడిత వర్గాల కోసం పోరాటం చేశాం. కానీ మా లక్ష్యాలు పూర్తిగా నెరవేరలేదని, ఇప్పుడు మల్లన్న మమ్మల్ని ప్రజాస్వామ్య మార్గంలోకి తీసుకువస్తూ, అసెంబ్లీలో ప్రజా ప్రతినిధులుగా నిలబెడతామని హామీ ఇచ్చారని అన్నారు. మేము అనుకున్న మార్పులను చట్టాల రూపంలో తీసుకురావడానికి ఇది ఒక చివరి అవకాశమని భావించి టీఆర్పీలో చేరుతున్నామని తెలిపారు. మా భావజాలం కలిగిన వేలాది మంది త్వరలోనే భారీగా పార్టీలో చేరతారని తెలిపారు. వేల సంవత్సరాల నుండి అణచివేయబడిన ఈ దేశ శ్రమజీవులు, ఉత్పత్తి కులాల వారు మెజార్టీ బహుజన వర్గాల విముక్తి కోసం సర్దార్ సర్వాయి పాపన్న, ఛత్రపతి శివాజీ, మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే నుండి బాబాసాహెబ్ అంబేద్కర్ వరకు ఎంతో మంది మహనీయులు త్యాగపూరిత ఉద్యమాలు చేశారని, స్వాతంత్రం వచ్చి 80 ఏండ్లు కావస్తున్నా నేటికి మెజార్టీ ప్రజలైన బహుజనులకు మౌలిక సదుపాయాలైన విద్య, వైద్యం అందని ద్రాక్షగా మారినాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన తీవ్ర అణచివేతకు వ్యతిరేకంగా నాలాంటి ఎంతోమంది ఉద్యమకారులు అమరులయ్యారని, ఆ అమరుల ఆశయ సాధనకు టి ఆర్ పి పార్టీలో చేరి పని చేస్తానని అన్నారు. ఈ చేరికలు తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీయనున్నాయి. ముఖ్యంగా పీడిత వర్గాలు, అడవి ప్రాంతాల ప్రజలు, ఉద్యమకారుల మధ్య టీఆర్పీకి కొత్త జవసత్వాలను అందించే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. తెలంగాణ అసెంబ్లీలో పీడిత వర్గాల గొంతు వినిపించాలంటే అది టి ఆర్ పి ద్వారానే సాధ్యమని మల్లన్న స్పష్టం చేశారు. 2028 ఎన్నికల్లో రాజ్యాధికారం సాధించడం లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతుందని తెలిపారు. పార్టీల చేరిన వారిలో స్వర్ణక్క, అనసూర్య, గిరిగాని బిక్షపతి గౌడ్, న్యాయవాది జన్ను పద్మ, చిలువేరు రమ్య, తాడూరి మోహన్, ఐరబోయిన రాజు యాదవ్, ఉపేంద్ర, స్వరూప, బాబన్న, స్వామి, గాలీబు సన్నీ, సరిత, కృష్ణ, గణేష్, పుట్టి రవి, తక్కలపల్లి రవి, ఏపూరి సాయికృష్ణ, స్వర్ణక్క తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ పి పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు వట్టే జానయ్య, బుర్ర మల్లేశం, నీరజ గౌడ్, మదన్ మోహనాచారి, ఎలబోయిన ఓదెలు, లింగం, మాదం రజనీకుమార్ యాదవ్, మార్క శ్రీనివాస్, గట్ల రాజన్న, వెంకటేష్ గౌడ్, ఐనవోలు మల్లికార్జున శాస్త్రి, పుట్ట రాజు మాదిగ, భద్రకాళి రమణ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ కు షోకాజ్ నోటీస్...

**ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రం వివాదం.**
**24 గంటల్లో సంజాయిషీ ఇవ్వాలి.**
**జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పర్శవేణి శ్రీనివాస్.**






**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి క్రైమ్**

పిట్ట పోరు పిట్ట పోరు పిల్లి తీర్చినట్టుగా ఉంది, పెద్దపల్లి జిల్లా, పాలకుర్తి మండలం, పాలకుర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో ముదిరిన ఆధిపత్య పోరు కాస్త పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కి కాంగ్రెస్ పార్టీ నుండి ఎందుకు సస్పెండ్ చేయకూడదు చెప్పాలంటూ.... 24 గంటల డెడ్ లైన్ పెట్టి షోకాస్ నోటీసు ఇవ్వడం రామగుండం నియోజకవర్గంలో హాట్ టాపిక్ గా మారింది. గ్రామస్థాయి వివాదం కాస్త జిల్లా స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. శుక్రవారం బసంత నగర్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్శవేణి శ్రీనివాస్, పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్, పాలకుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు.... పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెద్దపల్లి తిరుమల ఇటీవల గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ( పిఎసిఎస్ )ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణ విషయంలో వచ్చిన ఆరోపణలవల్ల కాంగ్రెస్ పార్టీకి జరిగిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ నుండి ఎందుకు సస్పెండ్ చేయకూడధొ వివరణ ఇవ్వాలంటూ ఆదేశించారు.

సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మెరుగు అశోక్ మాట్లాడుతూ... గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలతో కలిసి పని చేయాల్సిన సర్పంచ్, కక్షపూరితమైన వైఖరితో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపైనే తన అధికార దర్పాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. అధిష్టానం ఆదేశాలను ధిక్కరిస్తూ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతుందన్నారు. గ్రామ ప్రజలు, కార్యకర్తలమంతా కష్టపడి గెలిపించుకుంటే అవినీతి ఆరోపణలతో పరిపాలన సాగించడం కాంగ్రెస్ పార్టీకి తీవ్రం నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు.

### సర్పంచ్ పై ఆరోపణలు

గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకురాలిగా పనిచేస్తున్న నగునూరి జ్యోతి, సర్పంచ్ పెద్దపల్లి తిరుమల పై తీవ్రమైన అవినీతి ఆరోపణలు చేశారు. గత రెండు సీజన్లుగా పాలకుర్తి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎలాంటి అవినీతి, అక్రమాలు, లేకుండా రైతుల సంక్షేమం కోసం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. పాలకుర్తి గ్రామ రైతులలో నాపై నాకుటుంబం పై వస్తున్న ఆదరణను చూసి ఓర్చుకోలేక సర్పంచ్ అనే అధికార దర్పంతో కొంతమంది తన తొత్తులను ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు పంపించి నన్ను నా భర్తను మానసికంగా వేధించడమే కాకుండా భౌతిక దాడులకు దిగడానికి ప్రయత్నం చేశారన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిర్వహిస్తున్న నన్ను 50వేల రూపాయలు లంచం డిమాండ్ చేశారన్నారు. అడిగిన డబ్బులు ఇవ్వకపోవడంతో కక్షగట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలో నిబంధనలకు విరుద్ధంగా నిధులు డ్రా చేస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. త్వరలోనే ఆధారాలతో ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంగాధరి రమేష్, నూకల గట్టయ్య, రాజమౌళి, బ్రహ్మం, సంజన, సాగర్, ఒడ్నాల రాజు, దేవ భారతి, అంజయ్య, లక్ష్మయ్య, పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా యువతి మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం



**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

మాడ్గుల మండలం అందుగుల గ్రామానికి చెందిన పోతులపల్లి రాజు సోదరి జ్యోతి అనారోగ్యం కారణంగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు విషయం మాడ్గుల బీఆర్ఎస్ పార్టీ నాయకుల చిత్తాపురం అనిల్ ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బీ ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ స్పందించి 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో మాడ్గుల సర్పంచ్ అంబాల జంగయ్య. ఆమనగల్ పి ఎ సి ఎస్ చెర్మెన్ గంప వెంకటేష్ , బీ ఆర్ ఎస్ నాయకులు విరబొమ్మ బుచ్చి బాబు గ్రామస్తులు పోతులపల్లి రాజు ఉన్నారు

## నంచర్ల గేట్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**మూడు బైకులు ఢీకొని నలుగురికి గాయాలు**

**అగ్నిధార న్యూస్‌మహమ్మదాబాద్:**



మహమ్మదాబాద్ మండల పరిధిలోని నంచర్ల గేట్ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మూడు ద్విచక్ర వాహనాలు పరస్పరం ఢీకొనడంతో నలుగురు వ్యక్తులు గాయపడ్డారు. స్థానికుల సమాచారం మేరకు 108 అంబులెన్స్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అందించారు. ప్రమాదంలో కోస్గి మండలం సూరాపల్లి గ్రామానికి చెందిన మురళి (23), తండ్రి హనుమంతు, వెన్నుపూస, కుడిచేయి, కుడికాలికి గాయాలయ్యాయి. అదే గ్రామానికి చెందిన కేశవ్ (22), తండ్రి చిన్నప్ప, శరీరంపై పలుచోట్ల గాయపడ్డాడు. మహమ్మదాబాద్ మండలం చౌదర్పల్లి గ్రామానికి చెందిన రాజు (40) కాలికి, శరీరంపై గాయాలయ్యాయి. దేవిబాయి (33), భర్త రాజు నాయక్, వెన్నుపూసతో పాటు శరీరంపై పలుచోట్ల గాయాలపాలైంది. 108 అంబులెన్స్ ఈఎంటీ జానమ్మ, పైలట్ అక్బర్‌లు క్షతగాత్రులకు అంబులెన్స్‌లోనే అత్యవసర చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఘనంగా మే డే కార్మిక దినోత్సవం గండీడ్ మండలంలో



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:**

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్. మండల కేంద్రంలో మే డే (కార్మిక దినోత్సవం) ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏపి.జితేందర్ రెడ్డి, గండీడ్ గ్రామ సర్పంచ్ ర్యాగారి భగవంతు రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కప్లాపూర్ ఆశన్న, సీనియర్ నాయకులు దోమ రాం చంద్రరెడ్డి, ఉప సర్పంచ్ గుముడాల చెన్నయ్య, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధ గాలన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి పకిరయ్య,వెంకట్ రెడ్డి,గండీడ్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు హస్నబాద్ వెంకటయ్య, సిఐటియు సీనియర్ నాయకులు భీమయ్య,సిటిజన్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మండల అధ్యక్షులు రంగారెడ్డి పల్లి వివేకానంద్, మండల కెవిపిఎస్ అధ్యక్షులు కర్రె మహేందర్, మల్కయ్య,గంగాపురి, కొమ్ము వెంకటయ్య, మైబు,ఆశా కార్యకర్తలు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగరం గ్రామ పంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ బహుకరణ

**ఏటూరునాగరం :** ప్రజాసేవలో నిరంతరం ముందుండే ఏటూరునాగరం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత, ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, కాకులమర్రి ప్రదీప్ రావు మరోసారి తమ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. వారి తాత దివంగత కాకులమర్రి రాఘవరావు జ్ఞాపకార్థం తమ సొంత నిధులతో కొనుగోలు చేసిన డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్‌ను గ్రామ పంచాయతీకి బహుకరణగా అందజేశారు. ఏటూరునాగరం పరిసర ప్రాంతాల్లో ఎవరైనా మరణించినప్పుడు, మృతదేహాన్ని భద్రపరచుకోవడానికి ఫ్రీజర్ బాక్స్ కోసం మంగపేట వంటి సుదూర ప్రాంతాల నుండి తెచ్చుకోవాల్సి వచ్చేది. వేరే ప్రాంతాల నుండి తెచ్చుకోవడంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను, ఆలస్యాన్ని చూసి చలించిపోయిన సర్పంచ్ కుటుంబం, స్థానికంగానే ఈ సదుపాయం ఉండాలని నిర్ణయించుకున్నారు. ప్రభుత్వ నిధులపై ఆధారపడకుండా, తమ సొంత నిధులను వెచ్చించి ఈ ఫ్రీజర్ బాక్స్‌ను కొనుగోలు చేసి పంచాయతీకి అప్పగించారు. దీనివల్ల నిరుపేదలకు, మారుమూల గ్రామ ప్రజలకు ఆర్థిక భారం తగ్గడమే కాకుండా, సమయం కూడా ఆదా అవుతుంది. ఈ సందర్భంలో సర్పంచ్ శ్రీలత మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి ఈ చిన్న సహాయం చేయడం తమ కుటుంబానికి ఎంతో తృప్తినిచ్చిందని తెలిపారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com